


# మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

RNI Number
TELTEL/2023/85680

సంపుటి : 3 | సంచిక : 347 | ఆగస్టు 15 శనివారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-







# కేబినెట్ కీలక నిర్ణయాలు.. సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట

- రేషన్ కార్డుదారులకు స్మార్ట్ కార్డులు పంపిణీకి నిర్ణయం
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2.0కు ఆమోదం
- ఏడు రకాల సన్నాలకు క్వింటాల్‌కు రూ.500 బోనస్
- 18,766 ఆటోలను ఈవీలుగా మార్చేందుకు రూ.200 కోట్ల పథకం
- మక్తల్--నారాయణపేట--కొడంగల్ ఎత్తిపోతల ఫేజ్-2కు రూ.2,100 కోట్లు
- ఏడు నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు అనుమతి




హైదరాబాద్: రేపు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్రంలో రేషన్ కార్డుదారులకు స్మార్ట్ కార్డులను పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించింది. అందుకు సంబంధించి


(మిగతా 2వ పేజీలో..)

# పార్లమెంట్ సెషన్‌లో ఎదురుదెబ్బ.. దిద్దుబాటు చర్యల్లో మోదీ సర్కార్!

పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో కీలక బిల్లులను ఆమోదింపజేసుకోవడంలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి అనూహ్యంగా ఎదురుదెబ్బ తగిలింది. ఎఫ్‌సీఆర్ఏ, డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ వంటి కీలక బిల్లుల విషయంలో ముందుకు వెళ్లలేకపోవడంతో బీజేపీ నాయకత్వం ఆత్మరక్షణలో పడినట్టు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ పరిణామాల నేపథ్యంలో నష్ట నివారణ చర్యలకు దిగిన ప్రధాని మోదీ, త్వరలో పార్టీలోనూ, కేంద్ర కేబినెట్‌లోనూ మార్పులకు శ్రీకారం చుట్టనున్నారని తెలుస్తోంది. విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్‌సీఆర్ఏ) సవరణ బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. అంతర్జాతీయంగానూ ఒత్తిడి రావడంతో కేంద్రం ఈ బిల్లును ప్రస్తుతానికి పక్కనపెట్టినట్టు సమాచారం. మరోవైపు, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు వ్యతిరేకంగా తమిళనాడు అసెంబ్లీ తీర్మానం చేయడంతో, ఈ బిల్లుకు పరోక్షంగా మద్దతివ్వాలనుకున్న డీఎంకే కూడా పునరాలోచనలో పడింది. ఇది కూడా కేంద్రానికి ప్రతికూలంగా మారింది. కాక్రోచ్ జనతా పార్టీ నిరసనలతో ప్రతిపక్షాలు మరింత బలం పుంజుకుని ఉభయ సభలను స్తంభింపజేశాయి. ఈ పరిణామాల నేపథ్యంలో హోంమంత్రి అమిత్ షా పార్లమెంటుకు రాకపోవడం, ప్రధాని మోదీ తన కార్యాలయానికే పరిమితం కావడంతో బీజేపీ ఆత్మరక్షణలో పడిందనే విశ్లేషణలు వెలువడుతున్నాయి. ప్రతిపక్షాల దాడి సమయంలో కొందరు విధేయులైన ఎంపీలు మినహా, పార్టీ సీనియర్ నేతలు మౌనంగా ఉండటం కూడా మోదీ శిబిరంలో కలవరం రేపినట్టు తెలుస్తోంది. ఈ ఎదురుదెబ్బ నుంచి కోలుకుని, తిరిగి బలం పుంజుకునేందుకు ప్రధాని మోదీ రాబోయే మూడు నెలల్లో కీలక చర్యలు చేపట్టనున్నారని సమాచారం. ఈ నెలాఖరులోపు పార్టీపరమైన మార్పులు, చేర్పులు ప్రకటించడంతో పాటు, కేంద్ర కేబినెట్ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియను కూడా వేగవంతం చేయనున్నారని తెలుస్తోంది. అదే సమయంలో, పార్టీలో కొంతకాలంగా దూరంగా ఉంటున్న సీనియర్ నేతలను సైతం తిరిగి విశ్వాసంలోకి తీసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగానే మాజీ స్పీకర్ సుమిత్రా మహాజన్, అహ్లూవాలియా వంటి నేతలతో ప్రధాని చర్చలు జరిపినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి.



మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

# కేబినెట్ కీలక నిర్ణయాలు.. సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట

మొదటి పేజీ తరువాయి)

అన్ని జిల్లాల్లో ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించింది. గతంలో రాష్ట్రంలో 2 కోట్ల 81 లక్షల మంది రేషన్ కార్డు లబ్ధిదారులుంటే.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డులు జారీ చేసింది. కొత్తగా కుటుంబ సభ్యుల పేర్లను కూడా నమోదు చేసింది. 62 లక్షల మందికి కొత్తగా లబ్ధి చేకూర్చింది. రాష్ట్రంలో ప్రస్తుతం మొత్తం 3 కోట్ల 42 లక్షల మంది రేషన్ లబ్ధిదారులున్నారు. వీరికి స్మార్ట్ కార్డుల జారీకి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది.గత ఏడాది నిర్వహించినట్లే.. ఈ ఏడాది కూడా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0 నిర్వహణకు రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో సదస్సు నిర్వహించాలని ప్రాథమికంగా తేదీలను నిర్ణయించింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి అధ్వర్యంలో సబ్ కమిటీతో పాటు సదస్సు నిర్వహణకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. గత ఏడాది తెలంగాణ రైజింగ్-2047 విజన్ను ఆవిష్కరించినట్లే.. ఈసారి ఇన్వెస్ట్ తెలంగాణ థీమ్ తో సదస్సు నిర్వహణకు ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా ఫ్యూచర్ సిటీ ప్లాన్ ఆవిష్కరించనుంది. ప్రధానంగా మన రాష్ట్రంలో డిఫెన్స్, ఏరో స్పేస్, ఫార్మా రంగాల్లో పరిశ్రమలు, పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేలా ఈసారి సదస్సు జరుగుతుంది. వివిధ రంగాల్లో ఇప్పటికే తెలంగాణ స్టార్టప్ లు, పరిశ్రమలు సాధించిన విజయాలు.. వివిధ రంగాల కొత్త ఆవిష్కరణలకు సంబంధించి ఎగ్జిబిషన్, స్టాళ్లను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది.వానాకాలం పంటకు సంబంధించి ఏడు రకాల సన్న ధాన్యం సాగును ప్రోత్సహించి, ఆ ఏడు రకాల సాగును పెంచడానికి రైతులకు అవగాహన కల్పించాలని కేబినేట్ నిర్ణయించింది. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీ భవనాలు, రైతు వేదికల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది నుంచి ఈ ఏడు రకాల సన్నాలకే రూ.500 బోనస్ చెల్లించాలని కేబినేట్ తీర్మానించింది. యాసంగి ధాన్యం సేకరణలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి 81.16 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతులకు కనీస మద్ధతు ధర చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేసింది. అందులో 63.62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కేంద్ర ప్రభుత్వం సేకరిస్తుంది. మిగతా 17.54 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఈ వేలం ద్వారా విక్రయించేందుకు కేబినేట్ ఆమోదం తెలిపింది. ఇటీవల మొక్కజొన్న వేలంతో రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం రాబట్టుకున్న నేపథ్యంలో ఈ మిగులు ధాన్యానికి కూడా క్వింటాకు రూ.2389 బేసిక్ ప్రైస్ నిర్ణయించి.. ఈ వేలం ద్వారా ధాన్యం అమ్మాలని కేబినేట్ నిర్ణయించింది. రాష్ట్రంలోని ఐటీఐలు, ఏటీసీలు, పాలిటెక్నిక్ కాలేజీలను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావడానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఐటీఐలు, ఏటీసీలు, పాలిటెక్నిక్ కళాశాలలు సాంకేతిక విద్యా శాఖ పరిధిలో ఉన్నాయి. వీటిని తెలంగాణ ఎడ్యుకేషన్ యాక్ట్ నుంచి తొలగించి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలో చేర్చేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రస్తుతం పరిశ్రమల శాఖ పరిధిలో ఉన్న వీటన్నింటినీ ఇకపై శక్తి శాఖ పరిధిలోకి విలీనం చేసేందుకు క్యాబినెట్ తీర్మానించింది.ఆదిలాబాద్, నిర్మల్, ముథోల్, బోథ్, సిర్పూర్, గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో తొలివిడతగా 113 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూల్ కాంప్లెక్స్లో నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈరోజు కొత్తగా ఆమోదించిన 7 స్కూళ్లతో కలిపి ఇప్పటివరకు 86 యంగ్ ఇండియా రెసిడెన్సియల్ స్కూల్ కాంప్లెక్స్ లకు అనుమతులు మంజూరయ్యాయి. మిగిలిన నియోజకవర్గాల్లోనూ వీలైనంత తొందరగా స్థల సేకరణ చేసి, నిర్మాణాలు చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటేడ్ స్కూళ్లను వీలైనంత వేగంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. నిర్మాణాలు పూర్తయిన చోట వచ్చే విద్యా సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని మంత్రివర్గ సమావేశం నిర్ణయించింది.కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో కాలుష్యాన్ని నియంత్రించి.. హైదరాబాద్ ను గ్రీన్ సిటీగా మార్చేందుకు రాష్ట్ర మంత్రివర్గం మరో కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్లో ప్రస్తుతం 18,766 పెట్రోల్, డీజిల్ ఆటోరిక్షాలున్నాయి. వీటిని ఈవీ (విద్యుత్తు వాహనాలుగా) మార్చేందుకు రూ.200 కోట్లతో ప్రత్యేక పథకం (తెలంగాణ ఆటో రిక్షా ఎలక్ట్రిక్ కన్వర్షన్ స్కీమ్) అమలుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద అర్హులైన ఆటో డ్రైవర్లకు ఒక్కో వాహనానికి గరిష్ఠంగా రూ.1 లక్ష 50 వేలు సబ్సిడీ అందిస్తారు. ప్రస్తుతం ఉన్న ఆటోకు విద్యుత్ కిట్ అమర్చుకోవటం లేదా పాత వాహనాన్ని స్క్రాప్ చేసి కొత్త విద్యుత్ ఆటో కొనుగోలు చేసుకునేందుకు ఈ పథకం ద్వారా అవకాశం కల్పించనున్నారు.హైదరాబాద్ సిటీ పరిధిలో ఉన్న కాలుష్య కారక పరిశ్రమలను సిటీ శివార్లకు తరలించేందుకు ఉద్దేశించిన ఎxూ పాలసీ దరఖాస్తుల గడువును మరో 3 నెలలు పొడిగించేందుకు కేబినెట్ నిర్ణయం. దరఖాస్తుదారుల విజ్ఞప్తుల మేరకు అక్టోబర్ 31 వరకు అప్లై చేసుకునేందుకు అవకాశం కల్పించింది.మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల ఫేజ్-×× పనుల కోసం రూ. 2,100 కోట్ల అంచనా వ్యయానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో దాదాపు లక్ష ఎకరాలకు సాగు నీరు, ఆ ప్రాంతంలో తాగు నీరు, పారిశ్రామిక అవసరాలకు ఈ ఎత్తిపోతల నుంచి అందుతుంది.గూడెం దొడ్డి పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు సామర్థ్యాన్ని 1.19 టీఎంసీ నుంచి 15 టీఎంసీలకు పెంచటంతో పాటు సోలార్ విద్యుత్ ఉత్పత్తిపై అధ్యయనం చేసేందుకు కన్సల్టెంట్ ను నియామకానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది

## ఢిల్లీ ఎయిర్‌పోర్ట్, హైకోర్ట్, ఎర్రకోట సహా కీలక ప్రదేశాలకు బాంబు బెదిరింపు.. హై అలర్ట్



దేశం ఒకపక్క స్వాతంత్ర్య దిన వేడుకలకు సిద్ధమవుతుంటే.. మరోపక్క దేశ రాజధానికి మాత్రం బాంబు బెదిరింపులు వచ్చాయి. ఢిల్లీలోని ఎయిర్‌పోర్టు, ఎర్రకోట, హైకోర్ట్ సహా కీలక ప్రదేశాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. ఇందుకు సంబంధించి శుక్రవారం అధికారులకు ఒక ఈమెయిల్ వచ్చింది. దీనిలో ఢిల్లీలోని కోర్టులు, రైళ్లలో పేలుళ్లకు పాల్పడతా మని హెచ్చరి ంచారు. ఆగష్టు 15న ఈ పేలుళ్లు జరుపుతామని మెయిల్‌లో ఉంది. అందులోనూ ఢిల్లీ హైకోర్టును ఆగష్టు 15న మధ్యాహ్నం 2.11 గంటలకు పేల్చేస్తామని కూడా పేర్కొన్నారు. ఢిల్లీని ఖలిస్తాన్‌లో భాగంగా చేయాలనే లక్ష్యంతో ఈ పేలుళ్లు జరుపుతామని మెయిల్‌లో పేర్కొన్నారు. సిక్కులకు న్యాయం చేయడంలో ఢిల్లీ హైకోర్టు విఫలమైనట్లు, అందులోనూ 1984లో జరిగిన సిక్కు అల్లర్ల కేసులో బాధిత సిక్కులకు కోర్టు న్యాయం చేయలేకపోయిందని, అందుకే ఢిల్లీ హైకోర్టును టార్గెట్ చేశామని మెయిల్‌లో వివరించారు. ఢిల్లీలో ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ 3ని పేల్చేస్తామన్నారు. జామ్‌నగర్ హౌజ్, ఝుండేవాలన్ బిల్డింగ్ వంటివాటికి కూడా బాంబు ముప్పు ఉంది. ఈ బాంబు హెచ్చరికల నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు, భద్రతా బలగాలు హై అలర్ట్ ప్రకటించారు. బాంబు బెదిరింపులు ఉన్న ప్రదేశాలలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. గట్టి నిఘా, బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎంట్రీ, ఎగ్జిట్ రూట్లలో తనిఖీలు చేపడుతున్నారు. ఇతర పబ్లిక్ ప్లేసులలో కూడా తనిఖీలు చేపట్టారు. ఢిల్లీ హైకోర్టు, ఎయిర్‌పోర్టులలో భద్రతను మరింతకట్టుదిట్టం చేశారు. శనివారం, ఆగష్టు 15న ఢిల్లీలో స్వాతంత్ర్య దిన వేడుకలు జరగనున్న సంగతి తెలిసిందే. ప్రధాని మోదీ ఆధ్వర్యంలో జరగనున్న ఈ వేడుకల కోసం ఢిల్లీ నగరంలోని ఎర్రకోట ముస్తాబవుతోంది. ఈ నేపథ్యంలో భారీ భద్రత ఏర్పాటు చేశారు. వేడుకల కోసం మండి హౌజ్ మెట్రో స్టేషన్, ఐటీవో బిల్డింగులను అందంగా అలంకరించారు.

## తమిళనాడు ప్రభుత్వం, సీఎం విజయ్‌కి సుప్రీంకోర్టులో బిగ్ రిలీఫ్!

మొదటి పేజీ తరువాయి)

తమిళనాడులోని కరూర్ తొక్కిసలాట దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని రద్దు చేస్తూ గతంలో మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టు తాజాగా స్టే విధిస్తూ కీలక ఆదేశాలు ఇచ్చింది.మద్రాస్ హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై జస్టిస్ పార్డీవాలా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేస్తూ... ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలను ప్రశ్నించడానికి పిటిషనర్లకు గల హక్కును నిలదీసింది. దారుణమైన ఘటనలో కుటుంబానికి ఆసరాగా ఉండే ఏకైక వ్యక్తి చనిపోయినప్పుడు, వారి పిల్లలకు ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వడంలో ఎలాంటి తప్పు లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ స్టే ఉత్తర్వులతో బాధితుల కుటుంబాలకు ఉద్యోగాలు అందించే ప్రక్రియకు మళ్లీ మార్గం సుగమమైంది, ఇది ముఖ్యమంత్రి విజయ్ ప్రభుత్వానికి పెద్ద ఊరటగా నిలిచింది.

## 'ఇంకా ఎప్పుడు ఎదుగుతావ్ రాహుల్?'.. కాంగ్రెస్ అగ్రనేత 'హగ్' జోక్‌పై బీజేపీ ఫైర్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశాంగ విధానాన్ని విమర్శిస్తూ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా మండిపడింది. రాహుల్ గాంధీ బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తిగా వ్యవహరించాల్సిన తీరును మరిచిపోయారని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి విమర్శించారు. గురువారం నిర్వహించిన కాంగ్రెస్ జాతీయ సదస్సులో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. విదేశాంగ విధానంపై ప్రధాని మోదీకి ఉన్న అవగాహన విదేశీ నేతలను ఆలింగనం చేసుకోవడానికే పరిమితమైందన్నట్లుగా వ్యాఖ్యానించారు. వేదికపైనే కాంగ్రెస్ నేత సందీప్ దీక్షిత్‌ను ఆలింగనం చేసుకుని తన వ్యాఖ్యలను హాస్యంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ను 'జోకర్ల గుంపు'గా కూడా అభివర్ణించారు.ఈ వ్యాఖ్యలపై ప్రహ్లాద్ జోషి తీవ్రంగా స్పందించారు. "రాహుల్ గాంధీ.. ఎప్పుడు ఎదుగుతారు?" అని వ్యగ్యంగా ప్రశ్నించారు. దేశాన్ని నడిపించడానికి పరిణతి చెందిన నాయకత్వం అవసరమని, 'జోకర్స్, క్లౌన్స్' వంటి పదాలు ఉపయోగించడం ఆయన రాజకీయ అపరిపక్వతను చూపిస్తోందని అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలు ఎన్నుకున్న నాయకుడని జోషి పేర్కొన్నారు. కుటుంబ వారసత్వం ద్వారా మోదీ ప్రధాని కాలేదని, రాహుల్ గాంధీ వ్యాఖ్యలు ప్రధానిని మాత్రమే కాకుండా దేశ ప్రజలను కూడా అవమానించేలా ఉన్నాయని విమర్శించారు.కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ కూడా రాహుల్ గాంధీపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన వ్యాఖ్యలు హద్దులు దాటుతున్నాయని అన్నారు. రాహుల్ ప్రవర్తనపై సోనియా గాంధీ జోక్యం చేసుకోవాలని వ్యాఖ్యానించారు.బీజేపీ ఎంపీ బాన్సురీ స్వరాజ్ కూడా రాహుల్ గాంధీపై మండిపడ్డారు. ప్రధాని మోదీపై ఆయన ఉపయోగించిన భాష లోక్‌సభ ప్రతిపక్ష నేత హోదాకు తగదన్నారు. దేశానికి నిర్మాణాత్మక ప్రతిపక్షం అవసరమని, సోషల్ మీడియా మీమ్స్, రీల్స్ కోసం చౌకబారు వ్యాఖ్యలు చేసే తీరు కాదని విమర్శించారు. కేంద్ర మంత్రి సుకాంత మజుందార్ సైతం రాహుల్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ప్రధాని మోదీ, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీపై చేసిన వ్యాఖ్యలు రాజకీయ చర్చ స్థాయిని మరింత దిగజార్చాయని పేర్కొన్నారు.



## నాకు తెలియకుండా ఇంత పెద్ద నిర్ణయమా? అధికారులపై డీకే శివకుమార్ ఫైర్.. గుట్కా నిషేధంపై యూటర్న్

కర్ణాటకలో గుట్కా నిషేధిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను అమలు చేసిన కొద్ది రోజులకే ప్రభుత్వం వెనక్కి తగ్గేందుకు సిద్ధమైంది. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రంలోని వక్క (అడక) రైతులు తీవ్రంగా నష్టపోతారని అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేయడంతో ఈ పరిణామం చోటుచేసుకుంది. గుట్కా నిషేధ ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇప్పటికే అధికారులను ఆదేశించినట్లు ప్రభుత్వ వర్గాలు శుక్రవారం తెలిపాయి.గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై తీవ్ర చర్చ జరిగినట్లు సమాచారం. ఇంతటి కీలకమైన నిర్ణయం తన దృష్టికి రాకుండా ఎలా జారీ చేశారని సీఎం అధికారులను ప్రశ్నించినట్లు తెలిసింది. ఈ విషయంపై ఆరోగ్యశాఖ కార్యదర్శిపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తర్వులు జారీ చేసే ముందు తనతో ఎందుకు చర్చించలేదని నిలదీశారు. రాష్ట్రంలోని ఏడెనిమిది జిల్లాల్లో రైతులు పూర్తిగా వక్క సాగుపైనే ఆధారపడి జీవిస్తున్నారని ఆయన గుర్తుచేశారు.అంతకుముందు కాంగ్రెస్, బీజేపీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిని కలిసి గుట్కా నిషేధం వల్ల వక్క రైతులకు జరిగే నష్టంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం గురించి తనకు తెలియదని, సమస్యను పరిష్కరిస్తానని సీఎం వారికి హామీ ఇచ్చారు. తమతో సంప్రదించకుండా ఇలాంటి నిర్ణయం తీసుకోవడంపై ఎమ్మెల్యేలు అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ పరిణామంపై మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ ఎంపీ బసవరాజ్ బొమ్మై స్పందిస్తూ.. ప్రజారోగ్యం, రైతుల ప్రయోజనాల మధ్య ప్రభుత్వం సమతుల్యం పాటించాలని సూచించారు. "ఆరోగ్యం ముఖ్యమే, కానీ వక్క రైతుల ప్రయోజనాలను కూడా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఒకప్పుడు మల్నాడు ప్రాంతానికే పరిమితమైన వక్క సాగు, ఇప్పుడు రాష్ట్రంలోని చాలా జిల్లాలకు విస్తరించింది. రైతులు ఐదేళ్ల పాటు పెట్టుబడి పెట్టి పంట కోసం ఎదురుచూస్తారు. ఇలాంటి ఏకపక్ష నిర్ణయాలు వారిని తీవ్రంగా దెబ్బతీస్తాయి. ఒకవేళ నిషేధం అమలు చేయాలనుకుంటే రైతులకు నష్టపరిహారం అందించాలి" అని ఆయన డిమాండ్ చేశారు.వక్క రైతుల ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తే, ముఖ్యంగా మల్నాడు ప్రాంతంలో తీవ్ర ప్రతిఘటన ఎదురవుతుందని జేడీఎస్ ఎమ్మెల్యే ఎ. మంజు హెచ్చరించారు. "రైతుల ఆందోళనలకు మేం మద్దతిస్తాం. ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి" అని ఆయన కోరారు. మరోవైపు, గుట్కా నిషేధం వార్తలతో వినియోగదారులు ఆందోళనకు గురై, పెద్ద మొత్తంలో కొనుగోలు చేసి నిల్వ చేసుకుంటున్నారు. కొందరైతే బస్తాల్లో గుట్కా ప్యాకెట్లను తీసుకెళుతున్న దృశ్యాలు కనిపించాయి. ఈ వివాదం నేపథ్యంలో, ఉన్నతస్థాయి సమావేశం అనంతరం ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

## రాహుల్ గాంధీకి భారీ ఊరట.. సావర్కర్ వ్యాఖ్యల కేసు కొట్టేసిన సుప్రీం

సావర్కర్‌పై వ్యాఖ్యలకు సంబంధించి కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. ఆయనపై కొనసాగుతున్న క్రిమినల్ పరువునష్టం కేసును సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. కేసు కొనసాగించేందుకు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం నుంచి తప్పనిసరిగా తీసుకోవాల్సిన అనుమతి పొందలేదని కోర్టు స్పష్టం చేసింది.జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ షీల్ నాగు ధర్మాసనం శుక్రవారం ఈ మేరకు తీర్పు ఇచ్చింది. అవసరమైన ప్రభుత్వ అనుమతి లేకుండా కేసు కొనసాగించలేమని పేర్కొంటూ రాహుల్ గాంధీ పిటిషన్‌ను అనుమతించింది. దీంతో దిగువ కోర్టు జారీ చేసిన సమన్లను కూడా రద్దు చేసింది. 2022లో మహారాష్ట్రలో సాగిన భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ సావర్కర్‌పై వ్యాఖ్యలు చేశారు. సావర్కర్ బ్రిటీషర్లకు సేవకుడిగా వ్యవహరించారని, బ్రిటీష్ ప్రభుత్వం నుంచి పెన్షన్ తీసుకునేవారని ఆరోపించారు.ఈ వ్యాఖ్యలపై న్యాయవాది నృపేంద్ర పాండే దిగువ కోర్టును ఆశ్రయించారు. రాహుల్ వ్యాఖ్యలు పరువునష్టం కలిగించడంతో పాటు వర్గాల మధ్య విభేదాలను రెచ్చగొట్టేలా ఉన్నాయని ఫిర్యాదు చేశారు.దీంతో దిగువ కోర్టు ప్రాథమికంగా కేసు విచారణకు అర్హమైనదేనని భావించింది. భారతీయ శిక్షాస్మృతిలోని 153ఏ, 505 సెక్షన్ల కింద రాహుల్‌కు సమన్లు జారీ చేసింది.అయితే సుప్రీంకోర్టు విచారణలో కీలక లోపం బయటపడింది. ఈ సెక్షన్ల కింద కేసు కొనసాగించేందుకు అవసరమైన ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వ అనుమతి తీసుకోలేదని తేలింది. దీంతో ఆ లోపాన్ని పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు మొత్తం క్రిమినల్ ప్రొసీడింగ్స్‌ను రద్దు చేసింది.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# తిరంగా ర్యాలీతో గుండె నిండా దేశభక్తి ఉప్పొంగింది.









**తిరంగా ర్యాలీతో అందరి గుండె నిండా దేశభక్తి ఉప్పొంగిందని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ .**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

తిరంగా ర్యాలీతో అందరి గుండె నిండా దేశభక్తి ఉప్పొంగిందని అర్బన్ ఎమ్మెల్యే ధన్?పాల్ సూర్యనారాయణ తెలిపారు. బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని ఆర్ఆర్ చౌరస్తా నుంచి గాంధీ చౌక్ వరకు తిరంగా ర్యాలీ నిర్వహించారు.

**నిజామాబాద్ ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో..**

ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఒకప్పుడు కేవలం స్వాతంత్ర్య దినోత్సవం, రిపబ్లిక్ డే రోజు మాత్రమే జాతీయ జెండాలను ఆవిష్కరించే వారన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు 2022లో ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. దీంతో ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం రెపరెపలాడుతోందన్నారు. ఇలాంటి కార్యక్రమం వల్ల దేశభక్తి పెంపొందడమే కాకుండా స్వాతంత్ర్య సమరయోధుల చరిత్ర తెలిసే అవకాశం ఉంటుందన్నారు. ప్రధానంగా కులం మతం ప్రాంతం అనే భేదాలు లేకుండా భారతీయుల ఐక్యత కోసం రూపొందించిన కార్యక్రమం అన్నారు. యువతలో జాతీయ భావాన్ని పెంపొందించడం దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడి భాగస్వామ్యాన్ని పెంచడం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.

**స్వాతంత్ర్య సమరయోధుల పాఠాలు..**

యువత స్వాతంత్ర సమరయోధుల పాఠాలు చదవాలని ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మాట్లాడుతూ. సూచించారు. చిన్న వయసులో ప్రాణాలర్పించిన భగత్? సింగ్, ఉద్దం సింగ్, చంద్ర శేఖర్ ఆజాద్ తదితరుల చరిత్రను తెలుసుకోవాలన్నారు. దేశానికి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడిన ఊరుకునేది లేదన్నారు. మతాల మధ్య చిచ్చు పెడితే వదిలేది లేదని పేర్కొన్నారు. రంగా ర్యాలీలో ఆయా పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, రాష్ట్ర కార్యదర్శి స్రవంతి రెడ్డి, కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఆగస్టు 15న అట్టహాసంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ.
## క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా పాలనాధికారి.









**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా :**

స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం. పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో భారీగా ఏర్పాట్లు. ఏర్పాట్లను పర్యవేక్షించిన ఇన్చార్జ్ కలెక్టర్, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య. 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే వేడుకలకు భారీగా ఏర్పాట్లు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థుల విన్యాసాలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన శకటాలను ప్రదర్శించనున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జరుగుతున్న ఏర్పాట్లను నిజామాబాద్ ఇన్చార్జ్ కలెక్టర్ భవేష్ మిశ్రా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య శుక్రవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్లో వేదిక, బారికేడింగ్, అతిథుల కూర్చునే ఏర్పాట్లు, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు తదితర ఏర్పాట్లను పరిశీలించారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలు, అధికారులు, ప్రముఖులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆగస్టు 15న నిర్వహించనున్న కార్యక్రమం విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్టమైన బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. వేడుకలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని సూచించారు. ఏర్పాట్లను పర్యవేక్షించిన వారిలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) భుజంగ రావు, ఎ.ఆర్ ఏసీపీ శ్రీరాములు, మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ నిజామాబాద్ ఏసీపీ ప్రకాష్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, సి.ఐలు, ఆర్.ఐ లు తదితరులు పాల్గొన్నారు.

## పశువుల చోరికి యత్నించిన ఆరుగురు అరెస్ట్

**మన దునియా ఆగష్టు 14,మంచిర్యాల జిల్లా**



తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పశువుల చోరీకి యత్నించిన ఆరు గురు నిందితులను పట్టుకొని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రసాదరావు మాట్లాడు తూ గోపాలరావు పేట గ్రామానికి చెందిన తుపాకుల తిరుపతికి చెందిన నాలుగు పశువులను గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి తీసుకు వెళ్లడం జరిగిందని ఈ నేపథ్యంలో తిరుపతి వచ్చి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వెంటనే తాము రంగంలోకి దిగి దొంగతనానికి యత్నించిన వారిపై నిగా పెట్టి విచారించడం కొనసాగిందని. ఈ విచారణలో బుర్సా భీమేశ్ (గోపాల్ రావు పేట), ఆత్రం శ్రీకాంత్ (పుల్కకుంట),టేకం పోశం (పులి కుంట), గోగర్ల తిరుపతి (పులి కుంట), కమ్మరి కిష్టయ్య (పులికుంట) ,సుంకే అంజన్న (పులి కుంట) గ్రామానికి చెందిన వారిగా గుర్తించడం జరిగిందని. ఈ ఆరుగురు నిందితులను పట్టుకొని పూర్తిస్థాయి విచారించగా నాలుగు పశువులను తామే చోరీకి ప్రయత్నించడం జరిగిందని ఒప్పుకోవడం జరిగిందని .ఈ ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు.

## కస్తూరిభాగాంధీ పాఠశాల విద్యార్థుల కు షీ టీం అవగాహనా సదస్సు

**మన దునియా, ఆగస్ట్ 14,మంచిర్యాల జిల్లా**



మహిళలు, చిన్నారులు సమస్యలపై నిర్భయంగా పిర్యాదు చేయాలి-వేధింపులు సహించవద్దు-షీ టీమ్స్‌ను ఆశ్రయించండి: కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాల మందమర్రి షీ టీమ్ పోలిసుల పిలుపునిచ్చారు.రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు,మంచిర్యాల డీసీపీ భాస్కర్ పర్యవేక్షణలో, మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఎస్ఐ.హైమ మహిళా భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం మంచిర్యాల జిల్లా మందమర్రి లోని కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాల లో నిర్వహించబడింది.షీ టీమ్ సిబ్బంది మహిళల కోసం అమలు చేస్తున్న భద్రతా చర్యలు, ఈవ్‌టీజింగ్,సైబర్ నేరాలు,మానవ అక్రమరవాణా,ట్రాఫిక్ నియమాలు,టి-సేఫ్ యాప్ మరియు షీ టీమ్స్ సేవల గురించి సమగ్రంగా వివరించారు.అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచిస్తూ,హెల్ప్‌లైన్ నంబర్లు డయల్ 100, రామగుండం షీ టీమ్ వాట్సాప్ నంబర్ 6303923700, మంచిర్యాల జిల్లా షీ టీమ్ నంబర్ 8712659385లను తెలియజేశారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.తెలంగాణ ప్రభుత్వం మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్రవ్యాప్తంగా పటిష్ట చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. మహిళలు ఎటువంటి వేధింపులకు గురైనా భయపడకుండా వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా షీ టీమ్ సిబ్బంది కానిస్టేబుళ్లు శ్రవణ్,శ్రీలత మరియు ప్రిన్సిపాల్ సునీత గారు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్యశాఖ జూనియర్ అసిస్టెంట్ సస్పెండ్.

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:బస్వరాజు మన దునియా :**

జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న శ్రీకాంత్ ను సస్పెండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో విధులు నిర్వహిస్తున్న సమయంలో కార్యాలయంలో పలు అక్రమలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడి కావడంతో ఉన్నతాధికారులు చర్యలకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డీఎంఈ జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే శ్రీకాంత్ ను సస్పెండ్ చేసిన విషయం జిల్లా అధికారులు గోప్యంగా ఉంచినట్లు తెలుస్తుంది. ఏడాదిన్నర క్రితం ఖమ్మం జిల్లాలో నియామకాల విషయంలో అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో రాష్ట్రస్థాయి అధికారులు విచారణ జరిపినట్లు తెలిసింది. ఈ విచారణలో అక్రమాలకు పాల్పడినట్లు వెల్లడి కావడంతో నివేదికను ఉన్నతాధికారులకు పంపించగా సస్పెండ్ చేశారు. జూనియర్ అసిస్టెంట్ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడంతో జిల్లా అధికారులు ఈ విషయాన్ని వెల్లడించేందుకు వెనుకడుగు వేస్తున్నారు. రెండు రోజుల క్రితమే సస్పెన్షన్ ఉత్తర్వులు వెలువడినప్పటికీ ఈ విషయాన్ని గోప్యంగా ఉంచడం వెనుక ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు. అయితే శ్రీకాంత్ ఏడాదిన్నర క్రితం ఖమ్మం జిల్లా నుండి బదిలీపై నిజామాబాద్ కు వచ్చారు. ప్రస్తుతం నిజామాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జూనియర్ న్ గా విధులు నిర్వర్తిస్తున్నారు.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో దాని చుట్టూ పోల్లు వేసి ఇనుప కంచె వేసిన ములకల బ్రదర్స్





**మన దునియా, వాజేడు, ఆగస్టు 14**

వాజేడు మండలం లోని చింతూరు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణ చుట్టూ ప్రహరీ లేకపోవడంతో స్కూల్లోకి గేదెలు ఆవులు మేకలు లోనకు వెళ్లి విద్యార్థులు కూర్చోవడానికి లేకుండా పశువులు పేడ వేయడం తో మూత్రము పోయటం స్కూల్లో విద్యార్థులు కూర్చోకుండా ఉండటం వలన అది గమనించిన ములకల బ్రదర్స్ రవి,కోటేశ్ ,రమేష్, వారి సొంత ఖర్చులతో 6000 రూపాయల విలువ చేసే పోల్లు , జాలి ,తీసుకొని వచ్చి వారే స్వయానా చుట్టూ ఫెన్సింగ్ వేయడం జరిగింది తన సొంత మీ ఊరి మీద ఉన్న అభిమానంతో తమ ఊరి పిల్లలే ఇబ్బంది పడుతుండటం వలన తమ వంతుగా సహకరించాలని దృఢ సంకల్పంతో చేయడం జరిగింది వారికి పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు గ్రామస్తులు అందరూ అభినందనలు తెలిపారు

## హర్ ఘర్ తిరంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండానురెపరెపలాడించాలి

**బిజెపి మండల అధ్యక్షుడు పెద్ది జగపతిబాబు పిలుపు**

**మన దునియా, వాజేడు, ఆగస్టు 14**





భారత స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించు కొని కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చిన ప్రతి ఇంటి పై జాతీయ జెండా కార్యక్రమంలో వాజేడు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది జగపతిబాబు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశ స్వతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి భారతీయుడు ప్రాథమిక బాధ్యత అని అన్నారు హర్ ఘర్ తిరంగా అనేది కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదని దేశ ప్రజలందరినీ ఐక్యమైత్యంగా ఉంచే దేశభక్తి ఉద్యమం అని పేర్కొన్నారు వాజేడు మండల పరిధిలోని ప్రతి గ్రామంలో ప్రతి ఇంట జాతీయ జెండాను సగర్వంగా ఎగరవేయాలి ఈ వేడుకల్లో యువత ప్రజా ప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు స్వచ్ఛందంగా పాల్గొ ని విజయవంతం చేయాలి ప్రతి ఒక్కరూ తమ ఇండ్లపై మువ్వన్నెల జెండాని ఎగరవేసి దానికి సంబంధించిన ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకుంటూ భావితరాలకు ప్రేరణగా నిలవాలి అని ఈ కార్యక్రమంలో పాల్గొని దేశభక్తిని చాటుకోవాలని మండల ప్రజలను బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు జగపతిబాబు కోరారు

## ఇంద్రకీలాద్రిపై వైభవంగా శ్రావణ మాస వేడుకలు.. పోటెత్తిన భక్తులు!.

**మన దునియా,విజయవాడ:ఆగస్టు 14**



విజయవాడలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మ ఆలయం శ్రావణ మాస సంబరాలతో కళకళలాడుతోంది. శ్రావణ మాసంలో మొదటి శుక్రవారం కావడంతో అమ్మవారి దర్శనార్థం భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.తెల్లవారుజాము నుంచే భక్తులు ఇంద్రకీలాద్రికి పోటెత్తడంతో అమ్మవారి సన్నిధి భక్తజనసంద్రంగా మారింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

ముఖ్యమైన తేదీలు మరియు వేడుకల వివరాలు..

ఆగస్టు 21: శ్రావణ మాసంలో అత్యంత విశిష్టమైన 'వరలక్ష్మీ వ్రతం' ఘనంగా నిర్వహించనున్నారు. ఆగస్టు 27, 28, 29: అమ్మవారి ఆలయూలో త్రిదినాల పాటు అత్యంత పవిత్రంగా 'పవిత్రోత్సవాలు' జరగనున్నాయి. సెప్టెంబర్ 4: అమ్మవారి సన్నిధిలో భక్తుల కోసం 'సామూహిక వరలక్ష్మీ వ్రతాలు' నిర్వహించనున్నారు. శ్రావణ మాసం ముగిసే వరకు అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, తగిన క్యూలైన్లు, ప్రసాద వితరణ ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు.అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు అధికారులకు సహకరించాలని కోరారు.

## ఆగస్టు 15న అట్టహాసంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ. క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా పాలనాధికారి.





**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: మన దునియా :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. నిజామాబాద్ నగరంలోని భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ లో ఈ నెల 15న శనివారంమద్యాహ్నం రెండు గంటలకు లబ్దిదారులకు ముఖ్య అతిథిగా విచ్చేయనున్న ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ భవేష్ మిశ్రా శుక్రవారం జిల్లా అధికారులతో కలిసి భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ ను సందర్శించి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు పరిశీలించారు. జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, రేషన్ కార్డులు కలిగి ఉన్న లబ్దిదారులు, రేషన్ డీలర్లు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరు కానున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పేద కుటుంబాల ప్రయోజనాలతో ముడిపడి ఉన్న ఈ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేసేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా పార్కింగ్ వసతి ఉండాలని, వేదిక, సీటింగ్ అరేంజ్ మెంట్, సౌండ్ సిస్టం, ఎల్.ఈ.డీ స్క్రీన్లు తదితర ఏర్పాట్లను పక్కాగా సరిచూసుకోవాలని అన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, జిల్లా రెవెన్యూ అధికారి బి.గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ట్రైనీ ఆర్డీఓ సందీప్, డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డీఆర్డీఓ సాయన్న, సివిల్ సప్లైస్ డీ.ఎం ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## ఇటలీ శైలింగ్ పోటీల్లో కౌశిక్‌వర్ధన్ సత్తా





- **13వ స్థానంలో నిలిచిన వంగపల్లి యువకుడికి కాంగ్రెస్ నేతల ఘన సన్మానం**

**మన దునియా కమలాపూర్**

ఇటలీలో నిర్వహించిన అంతర్జాతీయ శైలింగ్ పోటీల్లో హన్మకొండ జిల్లా, కమలాపూర్ మండలంలోని,వంగపల్లి గ్రామానికి చెందిన దేవరాజు కౌశిక్‌వర్ధన్ ప్రతిభ చాటాడు. అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని 13వ స్థానంలో నిలిచిన కౌశిక్‌వర్ధన్‌ను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కౌశిక్‌వర్ధన్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి గ్రామానికి గుర్తింపు తీసుకురావడం గర్వకారణమని నాయకులు పేర్కొన్నారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వాసాల శ్రీనివాస్, సీనియర్ నాయకుడు డాక్టర్ మౌటం కుమారస్వామి, వార్డు సభ్యులు ఎలుకటి అనిల్, ఎలుకటి వనిత అశోక్, నాయకులు ఆకునూరి సాంబయ్య, చిలువేరి రవీందర్, ఎండీ అంజాద్, ఉడుత సాయికృష్ణ, పెనుకుల ఐలయ్య, పరశు రాములు, పుల్ల శోభన్‌బాబు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రి డాక్టర్లపై ఆగ్రహం






**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

నిజామాబాద్ నగరంలోని ప్రభుత్వ జిల్లా జనరల్ ఆసుపత్రి (జీ.జీ.హెచ్)ను కలెక్టర్ భవేష్ మిశ్రా శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి చుట్టూ తిరుగుతూ పరిసరాలు, ఆవరణను ప్రతి అంగుళం పరిశీలించారు. అడుగడుగున నెలకొని ఉన్న అస్తవ్యస్థ పరిస్థితులను చూసి కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎనిమిది అంతస్తుల భవన సముదాయంతో కూడిన ఈ ఆసుపత్రిలో నిర్వహణ లోపాలు కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయని అన్నారు. అనేక చోట్ల డ్రైనేజ్ పైప్ లైన్ల లీకేజీలు ఉండడం, ఆసుపత్రి ప్రాంగణంలో వ్యర్థ జలాలు నిలిచి ఉండడం, పరిసరాలు దుర్గంధం వెదజల్లుతూ ఉండడాన్ని గమనించిన కలెక్టర్ సంబంధిత అధికారుల పనితీరును ఆక్షేపించారు. ప్రత్యేకించి సానిటేషన్ విభాగం లోపాలను ఎత్తి చూపారు. పరిస్థితి ఇలా ఉంటే చికిత్స కోసం వచ్చే వారు, ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వారు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంటుందని అన్నారు.బయట ఆస్పత్రి లోపలి భాగంతో పాటు, ప్రాంగణంలోనూ ఏ ఒక్క చోట కూడా నీరు నిల్వ ఉండకూడదని అధికారులను ఆదేశించారు. ఆస్పత్రిలోని ఆవరణలో ఉన్న ఓపెన్ డ్రైనేజీల మీద పైకప్పు నిర్మించాలని, మురుగు జలాలు నిలిచిపోకుండా వాటిని శుభ్రం చేయించాలన్నారు. పారిశుద్ధ్య వ్యవస్థను చక్కదిద్దేందుకు చేపట్టాల్సిన చర్యలపై సమగ్ర పరిశీలన జరపాలని నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ కు సూచించారు. ఎక్కడ కూడా చెత్తాచెదారం పేరుకుపోకుండా రోజువారీగా వెంటదివెంట తొలగిస్తూ ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని జీ.జీ. హెచ్ అధికారులను ఆదేశించారు. ఎక్కడబడితే అక్కడ వృధా నిర్మాణ సామాగ్రి పేరుకుపోయి ఉండడంతో తక్షణమే తొలగింపజేయాలని సూచించారు. ఆసుపత్రి ప్రాంగణం రహదారి అంతా గుంతలమయంగా మారినందున, తక్షణమే మరమ్మతులు చేయించాలని అన్నారు. కుక్కలు, పశువులు ఆసుపత్రి ఆవరణలోకి రాకుండా కట్టడి చర్యలు చేపట్టాలన్నారు. పారిశుధ్య పనుల విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా అనునిత్యం పకడ్బందీ పర్యవేక్షణ చేయాలన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ వి. భుజంగరావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ రాములు, ఇతర అధికారులు ఉన్నారు. డాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
ఆగస్టు । శనివారం । 15 । 2026


# వరుస చైన్ స్నాచింగ్ లకు పాల్పడుతున్న దొంగ అరెస్ట్.





**గంటల వ్యవధిలోనే దొంగను పట్టుకున్న నందిపేట్ పోలీసులు..**

**వివరాలు వెల్లడించిన నందిపేట్ ఎస్సై వినయ్.**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా**

ఒంటరి మహిళలే లక్ష్యంగా వరుస చైన్ స్నాచింగ్ లకు పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగను గంటల వ్యవధిలోనే నందిపేట్ పోలీసుల అరెస్టు చేశారు. ఈ మేరకు శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నందిపేట ఎస్సై వినయ్ వివరాలను వెల్లడించారు. నందిపేట్, మాక్లూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో వరుస చైన్ స్నాచింగ్ కేసుల ను ఛేదించచడంజరిగిందన్నారు. అంతర్ జిల్లా దొంగ నుండి 4 తులాల 3 గ్రాముల బంగారు పుస్తెల తాడులు, బైక్ స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. నందిపేట్, మాక్లూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో గురువారం జరిగిన వరుస చైన్ స్నాచింగ్ (బంగారు గొలుసుల దొంగతనం) కేసులను గంటల వ్యవధిలోనే ఛేదించినట్లు ఎస్సై తెలిపారు. సీసీ కెమెరాల నిఘా, పక్కా సమాచారంతో నిందితుడిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి దొంగిలించిన బంగారు ఆభరణాలు, నేరానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై స్పష్టం చేశారు. నందిపేట్ మండలం బాద్గుణ గ్రామానికి చెందిన నాలేశ్వరం దిలీప్ అనే నిందితుడు గతంలో 2025 డిసెంబర్ మాసంలో తన సంబంధీకులతో కలసి 'రమేష్' అనే వ్యక్తిని హత్య చేసిన కేసులో జైలుకు వెళ్లి వచ్చాడన్నాడు. ఆ కేసును కోర్టులో కొట్టివేయించడానికి డబ్బులు అవసరం కావడం తో, ఎలాగైనా తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే దురాశతో ఒంటరిగా వెళ్లే మహిళలను లక్ష్యంగా చేసుకుని చైన్ స్నాచింగ్స్ చేయాలని ప్లాన్ వేశాడని ఎస్సై వినయ్ వెల్లడించారు. పోలీసులకు, సీసీ కెమెరాలకు దొరకకుండాా్రా 25 ాాణ 9490 (జు 100) 2 రెండు వేర్వేరు టీ-షర్టులు (వైట్, బ్లూ) మార్చుకుంటూ 3) పాల్పడినట్లు తెలిపారు.

**నందిపేట్ పరిధిలో (బజార్ కొత్తూర్ శివారు) మాయాపూర్**

అంబేద్కర్ చౌరస్తా వద్ద ఒంటరిగా ఉన్న ఒక వృద్ధురాలికి లిఫ్ట్ ఇస్తానని బైక్పై ఎక్కించుకుని, మార్గమధ్యలో బజార్ కొత్తూర్ శివారు తోటల వద్ద ఆమె మెడలోని బంగారు గొలుసును తెంపుకొని పారిపోయినట్లు పేర్కొన్నారు.అదేవిధంగా మాక్లూర్ పరిధిలో (గొట్టుముక్కల శివారు): అక్కడ నుండి వేరే టీ-షర్ట్ ధరించి, గొట్టుముక్కల గ్రామం వద్ద బైక్ వెనుక వెళ్తున్న మరో మహిళ మెడలోని బంగారు గొలుసును లాక్కొని వేగంగా పారిపోయాడు.దొంగిలించిన బంగారు ఆభరణాలను విక్రయించడానికి నిందితుడు శుక్రవారం నిజామాబాద్ వైపు వెళ్తుండగా, సిర్మాజ్ పల్లి సబ్ స్టేషన్ వద్ద నందిపేట్ పోలీసులు నిర్వహిస్తున్న వాహన తనిఖీల్లో పట్టుకోవడం జరిగిందన్నారు.. పోలీసులను చూసి తప్పించుకునే ప్రయత్నం చేయగా పోలీసులు వెంబడించి చాకచక్యంగా పట్టుకోవడం జరిగిందన్నారు. నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారించగా నిందితుడు తాను చేసిన దొంగతనాల నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు.నిందితుడి వద్ద నుండి ఒక పుస్తె ఉన్న బంగారు గొలుసు: తూకం సుమారు 2 తులములు (నందిపేట్ వద్ద లాగినది).రెండు పుస్తెలు ఉన్న బంగారు గొలుసు: తూకం సుమారు 2.3 గ్రాములు (గొట్టుముక్కల వద్ద లాగినది). ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకుందామన్నారు.ప్రజలు, ముఖ్యంగా ప్రయాణాలు చేసే సమయంలో అపరిచిత వ్యక్తులను నమ్మి లిఫ్ట్ తీసుకోవద్దు. బంగారం లేదా విలువైన వస్తువులతో ఒంటరిగా ప్రయాణించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వినయ్ సూచించారు.అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 112 కి గానీ, స్థానిక పోలీస్ స్టేషన్కు గానీ సమాచారం అందించాలన్నారు. సమర్థవంతంగా పనిచేసి నిందితుడిని త్వరితగతిన పట్టుకున్న పోలీసు అధికారులను, సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించడం జరిగిందన్నారు. నిందితుడిని న్యాయస్థానం లో హాజరు పరచగా రిమాండ్కు తరలించడమైనదని ఎస్సై వినయ్ తెలిపారు.

# విజయవాడ నుంచి కాశీకి నేరుగా!

**గన్నవరం నుంచి వారణాసికి ఇండిగో సర్వీసు ప్రారంభం**

**వారానికి మూడు రోజులు.. కాశీ యాత్రికులకు మరింత సౌకర్యం**

**మన దునియా,విజయవాడ:ఆగస్టు 14**

విజయవాడ: కాశీ వెళ్లే ఆంధ్రప్రదేశ్ ప్రజలకు శుభవార్త. విజయవాడ గన్నవరం విమానాశ్రయం నుంచి పవిత్ర పుణ్యక్షేత్రం వారణాసికి నేరుగా విమాన సర్వీసు అందుబాటులోకి వచ్చింది. ఇండిగో సంస్థ ఈ నూతన సర్వీసును ప్రారంభించింది. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు వర్చువల్‌గా సర్వీసును ప్రారంభించారు.వారణాసి--విజయవాడ మధ్య విమానాలు మంగళవారం, గురువారం, శనివారం నడవనున్నాయి. దీంతో ఇప్పటివరకు ఇతర నగరాల్లో విమానాలు మార్చుకోవాల్సిన ప్రయాణికులకు నేరుగా కాశీ చేరుకునే అవకాశం లభించింది. ప్రయాణ సమయం తగ్గడంతో పాటు భక్తులకు మరింత సౌకర్యం కలగనుంది. ఆధ్యాత్మిక పర్యాటకానికి ఊతం విజయవాడ నుంచి కాశీకి నేరుగా విమాన సర్వీసు అందుబాటులోకి రావడం ఆధ్యాత్మిక పర్యాటకానికి మరింత ఊతమిస్తుందని అధికారులు పేర్కొన్నారు. అమరావతి



రాజధాని ప్రాంతంతో పాటు ఉమ్మడి కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లాల ప్రజలకు ఈ సర్వీసు ప్రయోజనకరంగా ఉండనుంది. ప్రాంతీయ విమాన కనెక్టివిటీని బలోపేతం చేయడంతో పాటు టైర్-2, టైర్-3 నగరాలను ప్రధాన విమానాశ్రయాలతో అనుసంధానించడమే లక్ష్యమని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు.

## బెల్లంపల్లి 2టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంచిర్యాల డీసీపీ




**మన దునియా, ఆగస్ట్ 14,మంచిర్యాల జిల్లా**



రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలోని బెల్లంపల్లి 2టౌన్ పోలీస్ స్టేషన్‌ను మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పనితీరు,నేరాల దర్యాప్తు పురోగతి, ప్రజలకు అందుతున్న పోలీస్ సేవలను నిరంతరం పర్యవేక్షించడంలో భాగంగా డీసీపీ ఈ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రతను పాటించాలని సూచించారు.వివిధ నేరాల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను క్రమబద్ధంగా ఉంచాలని ఎస్ఐ తిరుపతికి ఆదేశించారు.రిసెప్షన్ కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదపూర్వకంగా వ్యవహరించి,వారి సమస్యలను చట్టపరంగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులు, దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల వివరాలను పరిశీలించి,పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులు,వివిధ రిజిస్టర్లను పరిశీలించారు.అనంతరం ఎస్ఐ, స్టేషన్ రైటర్, సీసీటీఎన్ఎస్ రైటర్లతో మాట్లాడి కేసుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం,రికార్డులను సక్రమంగా అప్‌లోడ్ చేయడం వంటి అంశాలపై ఆరా తీశారు.ఈ తనిఖీలో బెల్లంపల్లి రూరల్ సీఐ హనూక్ కూడా పాల్గొన్నారు.

## సెర్వైకల్ నొప్పితో బాధపడుతున్నారా?

ఈ డిజిటల్ యుగంలో చాలా మంది గంటల తరబడి కంప్యూటర్, ల్యాప్‌టాప్ లేదా మొబైల్‌పై పని చేస్తారు. దీని వల్ల మెడ, భుజాలపై ఒత్తిడి పెరుగుతుంది. ఈ కారణంగా చాలా మంది సెర్వైకల్ స్పాండిలైటిస్ లేదా మెడ నొప్పి సమస్యను ఎదుర్కొంటారు. ఈ డిజిటల్ యుగంలో చాలా మంది గంటల తరబడి కంప్యూటర్, ల్యాప్‌టాప్ లేదా మొబైల్‌పై పని చేస్తారు. దీని వల్ల మెడ, భుజాలపై ఒత్తిడి పెరుగుతుంది. ఈ కారణంగా చాలా మంది సెర్వైకల్ స్పాండిలైటిస్ లేదా మెడ నొప్పి సమస్యను ఎదుర్కొంటారు. మెడలో బిగుసుకుపోవడం, భుజాలలో ఒత్తిడి, తలనొప్పి, వీపు నొప్పి వంటివి సెర్వైకల్ లక్షణాలుగా ఉండవచ్చు. సెర్వైకల్ నొప్పిని తగ్గించడానికి మీరు కొన్ని వ్యాయామాల సహాయం తీసుకోవచ్చు. ఈ వ్యాయామం మెడ బిగుసుకుపోవడాన్ని తగ్గిస్తుంది. కండరాలను సడలిస్తుంది. ఈ వ్యాయామం చేయడానికి నిటారుగా కూర్చోండి లేదా నిలబడండి. ఆ తర్వాత మెడను నెమ్మదిగా ముందుకు వంచండి. ఆపై వెనుకకు వంచండి. ఈ ప్రక్రియను 5 నుండి 10 సార్లు చేయండి. దీని వల్ల సెర్వైకల్ నొప్పి తగ్గవచ్చు. ఇది మెడ సౌలభ్యాన్ని పెంచుతుంది. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఈ వ్యాయామం చేయడానికి తలను నెమ్మదిగా కుడి వైపుకు తిప్పండి. కొన్ని సెకన్ల పాటు ఆపండి. ఆ తర్వాత తలను ఎడమ వైపుకు తిప్పండి. రెండు దిశలలో ఒక్కొక్కటి 5 సార్లు చేయండి. ఇది మెడ పక్కని కండరాలకు ఉపశమనం కలిగిస్తుంది. తలను నెమ్మదిగా కుడి వైపుకు వంచండి (చెవిని భుజం వైపు తీసుకురండి). 10 సెకన్ల పాటు ఆపండి. ఆపై ఎడమ వైపుకు పునరావృతం చేయండి. ఈ ప్రక్రియను 3-4 సార్లు చేయండి. ఈ భంగిమ మీ మెడ స్థానాన్ని మెరుగుపరుస్తుంది. సెర్వైకల్ నొప్పిని తగ్గిస్తుంది. దీన్ని చేయడానికి మీ వీపు, మెడను నిటారుగా ఉంచండి. ఆపై గడ్డాన్ని మెడ వైపు నెమ్మదిగా లోపలికి లాగండి. 5 సెకన్ల పాటు ఆపి, ఆ తర్వాత సాధారణ స్థితికి తిరిగి వెళ్లండి. దీన్ని 10 సార్లు పునరావృతం చేయండి.



# ఒత్తిడిని తగ్గించుకోవాలంటే ఏం చేయాలో తెలుసా?

ఈ రోజుల్లో ఉద్యోగ రీత్యా లేదా ప్రేమ, డబ్బు లేదా ఫ్యామిలీ పరంగా ఏదయినా కారణం చేత చాలామంది టెన్షన్ లేదా ఒత్తిడికి గురవుతారు. దీని వలన మన మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది. ప్రతి చిన్న దానికి ఎక్కువగా ఆలోచించడం వలన కూడా టెన్షన్, ఒత్తిడి వంటివి పెరుగుతాయి. మనం ఇతరులతో ఎలా మాట్లాడాలి వారు మనకు ఎలా స్పందిస్తారో ముందుగా ఊహించుకొని మనం అనుకున్న అంచానాలు రీచ్ అవ్వకపోయినా ఒత్తిడికి గురవుతారు. కాబట్టి మనం ప్రతి విషయంలో ఎలా జరిగిన దానిని స్వీకరించగలగాలి అంతేగాని దాని గురించి ఆలోచిస్తూ ఉండకూడదు. మన మూడ్ సరిగ్గా లేకపోయిన ఆ సమయంలో మనం తీసుకునే నిర్ణయాలు చెడుగా ఉంటాయి. దీని వలన మనం అవతలివారిలో నెగిటివిటీ ని పెంచిన వారమవుతాము. తరువాత మనం వారు మన గురించి ఏమి ఆలోచిస్తున్నారో అని అనుకుంటూ ఉంటాము ఇలా ఆలోచనలతో ఒత్తిడికి గురవుతాము. కాబట్టి మన మూడ్ బాగోలేనప్పుడు ఎటువంటి నిర్ణయాలు తీసుకోకపోవడమే మంచిది. లావుగా ఉన్నామని లేదా సన్నగా ఉన్నామని లేదా ఏదయినా మానసిక, శారీరక సమస్య వచ్చినా కొందరు చాలా బాధపడుతుంటారు. అంతే కానీ సమస్యకు పరిష్కారం వెతకరు. కాబట్టి మనం ఏదయినా సమస్య వచ్చినప్పుడు బాధపడకుండా దానికి పరిష్కారం వెతకాలి. ఈ మధ్య చాలామంది దానిలోనే సినిమాలు, సీరియళ్లు, షోస్ చూస్తున్నారు కాబట్టి దీని వలన మనం ఎక్కువ సమయం స్క్రీన్ మీద గడుపుతున్నారు. దీని వలన మెంటల్ హెల్త్ ఇష్యూస్ వచ్చే అవకాశం ఉంది. కాబట్టి మనం  లో సినిమాలు, సిరీస్ లు చూసేటప్పుడు మధ్యమధ్యలో బ్రేక్ ఇస్తూ ఉండాలి దాని వలన మన ఆరోగ్యానికి మంచిది. ఒత్తిడి వలన మనకు గుండె సమస్యలు, ఆస్తమా, హైపర్ టెన్షన్, జుట్టు రాలడం వంటి సమస్యలు వస్తాయి. ఒత్తిడిని, టెన్షన్ ను తగ్గించుకోవడానికి మనం మొదట ఎక్కువగా ఆలోచించడం తగ్గించు కోవాలి. ఇంకా యోగా, ధ్యానం వంటివి చేస్తూ ఉండాలి. వీటి వలన రిలీఫ్ గా ఉంటుంది.

మన దునియా
RNI Number
మన అక్షరం - మన ప్రపంచం

# షుగర్ ఫ్రీ స్నాక్స్ ఆరోగ్యానికి మంచిదా?

కాలం మారుతున్న కొద్దీ మనం తినే ఆహారంలో కూడా విషపూరిత అంశాలు చేరిపోతున్నాయి. మనం రోజూ తినే ఆహారమే నేడు మనిషి ఎదుర్కొంటున్న అనేక వ్యాధులకు కారణం. మొదట్లో, చెడుకు బానిసలుగా ఉన్నవారు మాత్రమే అనారోగ్యానికి గురవుతారు. అయితే ఇప్పుడు మనం తినే ఆహారంలో కాస్త మార్పు వచ్చినా గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే అవకాశాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఈ మధ్య కాలంలో షుగర్, స్థూలకాయం, క్యాన్సర్ వంటి సమస్యలు పంచదారతో కూడిన ఆహారం తీసుకోవడం వల్ల వస్తాయని చెప్పారు. అందువల్ల, చాలా మంది ప్రజలు చక్కెర ఆహారాలకు దూరంగా ఉండటం , చక్కెర లేని ఉత్పత్తులను తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని గడుపుతున్నారని అనుకుంటారు. అయితే మనం అనుకున్నట్లుగా చక్కెర రహిత ఉత్పత్తులు నిజంగా ఆరోగ్యానికి మంచివేనా? దీని గురించి నిపుణులు ఏమంటారు? పేరు సూచించినట్లుగా, చక్కెరను ఉపయోగించకుండా చక్కెర రహిత ఉత్పత్తులు తయారు చేయబడతాయి . కానీ తీపి రుచిని అందించడానికి తక్కువ కేలరీలతో ప్రత్యామ్నాయ స్వీటెనర్లను ఉపయోగిస్తారు. అస్పర్టమే సాధారణంగా అటువంటి చక్కెర రహిత ఉత్పత్తులలో ఉపయోగిస్తారు. వీటిని సాధారణంగా చూయింగ్ గమ్ , బేకింగ్ సోడాలో ఉపయోగిస్తారు. అస్పర్టమే కాకుండా, సాచరిన్ , సుక్రలోజ్ కూడా సాధారణంగా చక్కెర రహిత ఉత్పత్తులలో కనిపిస్తాయి. ఇప్పుడు మన ముందున్న ప్రశ్న ఏమిటంటే, చక్కెరను ఉపయోగించకుండా తయారు చేసే ఈ షుగర్ ఫ్రీ ఉత్పత్తుల వినియోగం నిజంగా ఆరోగ్యానికి మంచిదేనా, పోషకాహార నిపుణుడు అమిత గాద్రే ప్రకారం, చక్కెర కంటెంట్ వినియోగంతో పోలిస్తే చక్కెర లేని స్వీట్లు తీసుకోవడం ఆరోగ్యానికి




మంచిదే. ఉత్పత్తులు. కానీ షుగర్ లేదనే కారణంతో ఎక్కువగా తినడం ప్రారంభిస్తే సమస్యలు వస్తాయి. పండుగల సమయంలో తరచుగా భోజనం చేయడంలో తప్పులేదు. ప్రతిరోజూ షుగర్ ఫ్రీ ఉత్పత్తులను తీసుకోవడం ఖచ్చితంగా మంచిది కాదు. షుగర్ ఫ్రీ క్యాండీలలో కూడా మీరు జాగ్రత్తగా ఉండాలి, ఎందుకంటే వాటిలో మీ క్యాలరీలను పెంచే ఇతర పదార్థాలు ఉంటాయి. అమిత ప్రకారం, మీరు వారానికి ఒకసారి చక్కెర లేని ఉత్పత్తిని తీసుకోవచ్చు. మిఠాయిల కోసం మార్కెట్లకు వెళ్లినప్పుడు రెండు రకాల స్వీట్లు దొరుకుతాయి. ఒకదానిలో షుగర్ వాడలేదని రాసి ఉండగా, మరో దానిలో షుగర్ ఫ్రీ అని రాసి ఉంది. మంచి ఆరోగ్యం విషయంలో దేన్ని ఎంచుకోవాలి అనే విషయంలో వినియోగదారులుగా మనం అయోమయం చెందడం సర్వసాధారణం. అయితే రెంటికి ఏమైనా తేడా ఉందా? లేక వీరిద్దరూ మిఠాయిల కోవకు చెందినవారే అనే సందేహం రావడం సహజం. వారు చక్కెరను ఉపయోగించరు లేదా చక్కెర రహితంగా లేబుల్ చేయబడిన ఉత్పత్తులలో చక్కెరకు ప్రత్యామ్నాయంగా ఏ ఇతర ఉత్పత్తిని ఉపయోగించరు. కానీ ఆ మిఠాయిని తయారు చేయడానికి ఉపయోగించే ఇతర పదార్థాలు తీపి భాగం కలిగి ఉండవచ్చు. కానీ షుగర్ ఫ్రీ ఉత్పత్తులలో చక్కెర ఉండదు. బదులుగా, అస్పర్టమే, సాచరిన్ , సుక్రలోజ్ వంటి పైన పేర్కొన్న పదార్థాలు ఉపయోగించబడతాయి. వీటిలో ఏది తినాలనేది మన ఇష్టం.

## ఈ టీలు తాగితే చాలు.. బెల్లీ ఫ్యాట్ కరిగిపోవడం ఖాయం!



ప్రస్తుత రోజుల్లో స్త్రీ పురుషులు చాలామంది అధిక బరువు బెల్లీ ఫ్యాట్ సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే. వీటి కారణంగా చాలామంది వారి సొంత పనులు చేసుకోవడానికి కూడా ఇబ్బంది పడుతూ ఉంటారు.కొన్ని కొన్ని సార్లు ఈ బెల్లీ ఫ్యాట్ కారణంగా బాడీ షేమింగ్ కామెంట్స్ ని కూడా ఎదుర్కోవాల్సి వస్తూ ఉంటుంది. అయితే ఈ బెల్లీ ఫ్యాట్ ని కరిగించుకోవడం కోసం కొన్ని రకాల టీలు బాగా ఉపయోగపడతాయి అని చెబుతున్నారు. ఇంతకీ ఆ టీ లు ఏవి అన్న విషయానికి వస్తే.. బరువు తగ్గడానికి ఉపయోగించే తీలను స్లిమ్మింగ్ టీలు అని పిలుస్తారు. ఈ స్లిమ్మింగ్ టీకి దాని ప్రభావాన్ని అందించే రెండు ప్రాథమిక పదార్థాలు కెఫిన్ , పాలీఫెనాల్స్. అదనపు ట్రైగ్లిజరైడ్‌లను కరిగించే నిర్దిష్ట ఎంజైమ్‌ను ప్రేరేపించడం ద్వారా, పాలీఫెనాల్స్ భాగం శరీరంలో అధిక ట్రైగ్లిజరైడ్ ఏర్పడే ప్రమాదాన్ని తొలగిస్తుందట. అలాగే శరీరంలో కొవ్వును సైతం కరిగిస్తుందని చెబుతున్నారు. కాగా స్లిమ్మింగ్ టీ తాగడం వల్ల జీవక్రియ రేటును పెంచడంలో సహాయపడుతుందట. ఇది శరీరంలో కొవ్వును చాలా తొందరగా కరిగిస్తుందని, ఇది వినియోగించే కేలరీల పరిమాణాన్ని కూడా తగ్గిస్తుందని చెబుతున్నారు. కార్బోహైడ్రేట్లు, చక్కెరలను కొవ్వుగా మార్చకుండా శరీరాన్ని నిరోధిస్తుందట. ఇది శరీరంలో ని కొవ్వు పరిమాణాన్ని తగ్గిస్తుందని, మీరు బరువు తగ్గడానికి కొన్ని సులభమైన కార్యకలాపాలతో స్లిమ్మింగ్ టీని కూడా తాగేస్తే, సులభంగా బరువు తగ్గవచ్చని చెబుతున్నారు వైద్యులు. బయట మార్కెట్లో మనకు అనేక రకాల స్లిమ్మింగ్ టీలు అందుబాటులో ఉన్నాయి. వాటిని తాగడం వల్ల ఈజీగా మీరు అధిక బరువుతో పాటు బెల్లీ ఫ్యాట్ ని కూడా కరిగించుకోవచ్చు.

## ఈ ఫేస్ ప్యాక్ ట్రై చేస్తే చాలు.. నిముషాల్లో స్కిన్ మెరిసిపోవాల్సిందే!

చాలామంది స్త్రీ పురుషులు అందంగా కనిపించడం కోసం వేలకు వేలు డబ్బులు ఖర్చు చేస్తూ ఉంటారు. బ్యూటీ పార్లర్ల చుట్టూ తిరుగుతూ, రకరకాల బ్యూటీ ప్రోడక్టులు ఉపయోగిస్తూ ఉంటారు. ఇంకొందరు సహజంగా కనిపించే అందం కోసం ప్రయత్నిస్తూ ఉంటారు. కొందరు ఫంక్షన్ల కోసం నిమిషాల్లోనే మెరిసిపోయే స్కిన్ కావాలని కోరుకుంటూ ఉంటారు. మరి అలాంటి వాళ్ళు ఎటువంటి ఫేస్ ప్యాక్ ట్రై చేయాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. అందులో మొదటిది శనగపిండి, పసుపు ఫేస్ ప్యాక్ కూడా ఒకటి. ఈ ప్యాక్ చేయడానికి మీరు రెండు టేబుల్ స్పూన్ల శెనగపిండి, ఒక టీస్పూన్ పసుపు పొడిని కలపాలి. పేస్ట్ చేయడానికి పాలు లేదా రోజ్ వాటర్ ఉపయోగించవచ్చు. దీన్ని మీ ముఖానికి అప్లై చేసి 20 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తర్వాత శుభ్రం చేస్తే సరిపోతుందట. మరొక రెమిడీ విషయానికి వస్తే.. బంగాళదుంప అలోవెరా, శెనగపిండి ఫేస్ ప్యాక్.. అయితే ఈ ప్యాక్ చేయడానికి బంగాళదుంప గుజ్జు, అలోవెరా జెల్ , రెండు టేబుల్ స్పూన్ల శెనగపిండిని కలపాలి. మీరు పేస్ట్ చేయడానికి నీటిని ఉపయోగించవచ్చు. ఈ ఇక్ ఫేస్ ప్యాక్‌ని అప్లై చేసి, మీ చర్మంపై 10 నిమిషాల పాటు ఉంచి, తర్వాత శుభ్రం చేయవచ్చని చెబుతున్నారు. మరో ఫేస్ ప్యాక్ విషయానికి వస్తే.. నిమ్మకాయ టమాటో ఫేస్ ప్యాక్ తో ఇన్స్టంట్ అందాన్ని పొందవచ్చు అని చెబుతున్నారు. మరి ఈ మిశ్రమాన్ని ఎలా తయారు చేసుకోవాలి అన్న విషయానికి వస్తే.. ఈ ప్యాక్ కోసం, టొమాటో గుజ్జును తీసుకొని, ఒక టీస్పూన్ నిమ్మరసం జోడించాలి. అలా అప్లై చేసి 15 నిమిషాల పాటు అలాగే ఉంచి ఆ తర్వాత ముఖం శుభ్రం చేసుకోవాలి. మెరిసే చర్మం సొంతం కావాలి అనుకున్న వారు కాఫీ పాలు ప్యాక్ ట్రై చేస్తే చాలు. అందుకోసం ఈ రెండు పదార్థాలను 2:1 నిష్పత్తిలో కలిపి, మీ ముఖం మీద అప్లై చేయాలి. పాలలోని లక్షణాలు మీ చర్మానికి స్థితిస్థాపకతను నిర్ధారిస్తాయి. ఇది ముఖంపై ముడతలను తగ్గించడంతో పాటు, ముఖం మెరిసిపోయేలా చేయడంలో సహాయపడుతుందని చెబుతున్నారు.



## ఉద్యోగులు చేయి, మణికట్టు నొప్పితో ఎందుకు బాధపడుతున్నారు..?



నిరంతరం కంప్యూటర్ ముందు కూర్చునే వృత్తి నిపుణులు పని చేయడం సహజం. రోజులో ఎక్కువ భాగం పనికి కేటాయించడం అనేది కొంత మందిలో ఏదో ఒక అవసరం , ఆధునిక జీవనశైలి వలె దీనిని నివారించలేము అనేది కూడా వాస్తవం. చాలా మంది పని నిపుణులు పనిలో ఎక్కువ గంటలు గడపడం వంటి అనేక కారణాల వల్ల వేళ్లు, మణికట్టు, మోచేతులు , చేతుల్లో తీవ్రమైన నొప్పిని అనుభవిస్తారు. ఈ నొప్పిని తనిఖీ చేయకపోతే, ఇది దీర్ఘకాలిక చలనశీలత సమస్యలకు దారి తీస్తుంది. మీరు చేయగలిగే అనేక చేతి వ్యాయామాలు ఉన్నాయి, దీని కోసం డాక్టర్ లేదా ఫిజియోథెరపిస్ట్ మీకు మార్గనిర్దేశం చేయవచ్చు. ఆఫీసుకు వెళ్లేవారిలో చేయి నొప్పికి ఆరు సాధారణ కారణాల గురించి తెలుసుకుందాం. కంప్యూటర్‌ను ఉపయోగిస్తున్నప్పుడు టైపింగ్, మౌస్ ఉపయోగించడం, చేతిని నిరంతరం ఎత్తడం వంటి పునరావృత కదలికలు తరచుగా జరుగుతాయి, ఇది కండరాలు, స్నాయువులు , నరాలలో మంట , మైక్రోట్రామాకు దారితీస్తుంది. ఇది సాధారణంగా మణికట్టు, మోచేతులు , భుజాలను ప్రభావితం చేస్తుంది. కీబోర్డ్ , మౌస్ ఎక్కువసేపు ఉపయోగించడం వల్ల తరచుగా చేతులు , మణికట్టులో నొప్పి వస్తుంది. కొన్నిసార్లు తప్పు టైపింగ్ టెక్నిక్ లేదా గ్రిప్ ఉపయోగించే అవకాశాలు ఉన్నాయి. ఇందుకోసం మధ్యమధ్యలో చిన్నపాటి విరామాలు తీసుకోవడం, చేతులు, చేతులు, భుజాలను సాగదీయడం వంటి సాధారణ వ్యాయామాలు చేయవచ్చు. మీ కుర్చీ చాలా ఎత్తుగా లేదా చాలా తక్కువగా ఉంటే లేదా మీ డెస్క్ , మానిటర్ సరిగ్గా సర్దుబాటు చేయకపోతే, అది మీ మెడ, భుజాలు , చేతుల్లో ఒత్తిడిని కలిగిస్తుంది . ఈ నొప్పి మీ మణికట్టును ప్రభావితం చేసే కార్పల్ టన్నెల్ సిండ్రోమ్ , స్నాయువుల వాపు వంటి టెండినిటిస్ వంటి సమస్యలను కలిగిస్తుంది. మీకు సరిపోయేలా కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం ఈ సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. మీరు విరామం లేకుండా చాలా గంటలు పని చేస్తున్నారని గమనించండి. వ్యాయామం లేకపోవడం లేదా శారీరక శ్రమ లేకపోవడంతో పాటు పెరిగిన పని , ఒత్తిడి తీవ్రమైన నొప్పికి దారి తీస్తుంది. టెన్నిస్ ఎల్బో లేదా గోల్ఫర్స్ ఎల్బో వంటి టెండినిటిస్ (కండరాల వాపు) వంటి పరిస్థితులను నిర్ధారించడానికి మీ వైద్యుడికి వైద్య పరీక్ష సహాయపడుతుంది , ఇవి మోచేయిని ప్రభావితం చేసే సాధారణ సమస్యలు. ముఖ్యంగా పునరావృత కార్యకలాపాలు చేసే వ్యక్తులలో ఈ నొప్పులు సర్వసాధారణం. అలాంటి నొప్పి లేదా అసౌకర్యం ఉంటే, వైద్యుడిని చూడటం మంచిది. ఒక వ్యక్తి పేలవమైన , నిష్క్రియాత్మక జీవనశైలిని నడిపించినప్పుడు , శారీరక శ్రమలకు తక్కువ సమయం ఇచ్చినప్పుడు, వారు కండరాల నొప్పి సమస్యను అభివృద్ధి చేయవచ్చు. అదనంగా, ధూమపానం లేదా ఊబకాయం , మునుపటి గాయాలు లేదా మధుమేహం , ఆర్థరైటిస్ వంటి సమస్యలను కలిగి ఉన్న వ్యక్తులు చేతులు , చేతుల్లో నొప్పిని కలిగి ఉంటారు. దీని కోసం, క్రమం తప్పకుండా స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయండి , మీ పని స్థలాన్ని మీకు సౌకర్యవంతంగా ఉంచండి. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు కూడా చేయించుకోండి.

## తిప్పతీగ ఆకు తింటే తిప్పలన్నీ మాయం..



తిప్పతీగ ఆయుర్వేదంలో చాలా పురాతనమైన ఔషధ మొక్క. దీని ఆకులు, కాండం రెండూ అనేక ఆరోగ్య సమస్యలకు మంచి ఔషధంగా పనిచేస్తాయి. ఈ మొక్కలో పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి.ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అనేక వ్యాధులను తగ్గించడంలో సహాయపడుతుంది. 1. ఎముకలు: తిప్ప తీగను ప్రధానంగా ఎముకల బలహీనత, విరుగుడు గాయాలు (ఫ్రాక్చర్) సందర్భాలలో ఉపయోగిస్తారు. ఇది ఎముక కణాలను పునరుత్పత్తి చేస్తుంది. విరిగిన ఎముకలు మళ్లీ త్వరగా కుదించడానికి సహాయపడుతుంది. ఇందులో కాల్షియం, ఫాస్ఫరస్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇది ఎముకల కండరాలను బలపరుస్తుంది. 2. జీర్ణక్రియ: తిప్ప తీగ ఆకులను జీర్ణ సమస్యలకు ఆయుర్వేద వైద్యంలో విరివిగా ఉపయోగిస్తారు. ఇది అజీర్ణం, గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తాయి. తిప్ప తీగ ఆకుల ముద్దను తింటే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. 3. బరువు తగ్గడం: బచ్చలి కూరను బరువు తగ్గించే ప్రక్రియలో కూడా ఉపయోగిస్తారు. ఈ మొక్కలో ఉండే కాంపౌండ్స్ కొవ్వును కరిగించి శరీరంలో కొవ్వు నిల్వలను తగ్గిస్తాయి. ఇది శరీరంలో జీవక్రియను పెంచుతుంది. తద్వారా క్యాలరీలు తక్కువగా ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇది సహాయపడుతుంది. 4. చక్కెర నియంత్రణ: తిప్పతీగ ఆకులు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. మధుమేహం ఉన్నవారికి ఇది ప్రధానంగా ఉపయోగపడుతుంది. ఈ మొక్కలోని రసాయనాలు ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను స్థిరంగా ఉంచుతాయి. అందువలన, ఇది మధుమేహం ప్రభావాన్ని తగ్గిస్తుంది. 5. కీళ్లనొప్పులు: తిప్ప తీగలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కీళ్ల నొప్పులను తగ్గిస్తాయి. కీళ్లనొప్పులు వంటి వ్యాధుల నివారణలో ఈ మొక్కను ఉపయోగించడం వల్ల శరీరంలోని కీళ్లలో మంట మరియు నొప్పులు తగ్గుతాయి. జాయింట్ సెన్సిటివిటీని తగ్గించడం ద్వారా జాయింట్ ఫ్లెక్సిబిలిటీని మెరుగుపరుస్తుంది. 6. చర్మ సమస్యలు: తిప్ప తీగ ఆకులు చర్మ సమస్యలకు ఉపయోగపడతాయి. ఇందులోని క్రిమినా శక లక్షణాలు కోతలు, కాలిన గాయాలు, చర్మ ఇన్ఫెక్షన్ల వంటి చర్మ సమస్యలను నివారిస్తాయి. ఆకును రసాన్ని తీసుకుని చర్మానికి రాసుకుంటే చర్మంపై జిడ్డు, మొటిమలు తగ్గుతాయి.

## అందం కోసం విలువైన రహస్యం పటిక

పటిక అనేది బహుముఖ సహజ నివారణ. పటికను మీరు సాధారణంగా కొన్ని షాపుల్లో చూసే ఉంటారు. ఈ పటికలో క్రిమి సంహారక గుణాలు కలిగి ఉండడంతో, గాయాలైనప్పుడు రక్తం కారిపోకుండా పటిక కాపాడగలదు. ఇందులోని పొటాషియం, అల్యూమినియం, సల్ఫేట్ అనే రసాయన పదార్థాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరిస్తాయి. ఇది జుట్టును శుభ్రపరచడంలో, శరీరంపై ముడుతలకు చికిత్స చేయడంలో, చెమటను నియంత్రించడంలో, చిగుళ్ల రక్తస్రావం నుండి ఉపశమనం పొందడంలో ఇంకా మూత్ర ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. పటికను దంతాలను శుభ్రపరచడానికి మరియు చిగుళ్ళను బలోపేతం చేయడానికి ఉపయోగిస్తారు. ఇది పంటి నొప్పిని కూడా తగ్గిస్తుంది. పటికను దంతాలను శుభ్రపరచడానికి, చిగుళ్ళను బలోపేతం చేయడానికి ఉపయోగిస్తారు. ఇది పంటి నొప్పిని కూడా తగ్గిస్తుంది. పటికలో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. ఇది చర్మంపై ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది. పటిక నీటితో జుట్టు కడగడం వల్ల తలపై ఉన్న జుట్టులో ఉండే మురికి, పేలు వంటి తొలిగిపోతాయి. పటికను రాత్రంతా నీటిలో నానబెట్టి, ఉదయం మీ జుట్టును కడగాలి. యూరిన్ ఇన్ఫెక్షన్ నుండి ఉపశమనం కలిగించేందుకు ప్రైవేట్ పార్ట్ లను శుభ్రం చేయడానికి పటిక నీరు ఉపయోగపడుతుంది.



పటిక పొడి శరీరంలో వాపు, నొప్పిని తగ్గించడంలో ఉపయోగపడుతుంది. ప్రభావిత ప్రాంతంపై దీన్ని పూయడం మంచిది. పటిక నీటిని ముఖానికి పట్టించడం వల్ల ముడతలు తగ్గుతాయి. రెగ్యులర్ గా ఉపయోగించడం వల్ల చర్మం బిగుతుగా, కాంతివంతంగా మారుతుంది. పటిక చెమట వాసనను తగ్గించడంలో సహాయపడుతుంది. పటిక నీటితో స్నానం చేయడం వల్ల చెమట సమస్య తగ్గుతుంది. పటిక నీటితో పుక్కిలించడం చిగుళ్ల నుండి రక్తస్రావం నుండి ఉపశమనం కలిగిస్తుంది. నోటి దుర్వాసనను కూడా తగ్గిస్తుంది.

# 600వ టెస్టు ముంగిట టీమిండియా.. చరిత్రలో నిలిచిన 5 అద్భుత విజయాలు ఇవిగో!

భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో మరో సువర్ణాధ్యాయం ఆవిష్కృతం కానుంది. శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని టీమిండియా తన 600వ టెస్ట్ మ్యాచ్ ఆడేందుకు సిద్ధమైంది. ఈ ఘనత సాధించిన మూడో దేశంగా భారత్ చరిత్ర సృష్టించనుంది. ఇప్పటివరకు ఇంగ్లండ్, ఆస్ట్రేలియా మాత్రమే ఈ మైలురాయిని అందుకున్నాయి. శనివారం (ఆగస్టు 15) నుంచి గాలే వేదికగా శ్రీలంకతో ప్రారంభం కానున్న తొలి టెస్టు, భారత్‌కు ఈ చారిత్రక ఘట్టానికి వేదిక కానుంది. ఇది కేవలం వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ అవకాశాల కోసమే కాకుండా, భారత క్రికెట్ ప్రస్థానంలో ఒక మైలురాయిగా నిలిచిపోనుంది. భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవమైన ఆగస్టు 15న ఈ టెస్ట్ మ్యాచ్ ప్రారంభం కావడం మరో విశేషం. ఈ అరుదైన సందర్భంపై భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ స్పందిస్తూ, "600వ టెస్టుకు నాయకత్వం వహించడం ఎంతో గౌరవంగా ఉంది. అది కూడా స్వాతంత్ర్య దినోత్సవం రోజున కావడం మరింత పెద్ద గౌరవం" అని తన సంతోషాన్ని వ్యక్తం చేశాడు. ఈ చారిత్రక సందర్భంలో, భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో అభిమానుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ఐదు అద్భుత విజయాలను ఓసారి గుర్తుచేసుకుందాం.

1. పోర్ట్ ఆఫ్ స్పెయిన్, 1976 - అసాధారణ ఛేజింగ్

ఆ రోజుల్లో వెస్టిండీస్‌ను వారి సొంత గడ్డపై ఓడించడం, అందులోనూ 403 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడం ఒక కల మాత్రమే. అంతకుముందు 1948లో ఇంగ్లండ్‌పై ఆస్ట్రేలియా మాత్రమే 400 పైచిలుకు లక్ష్యాన్ని ఛేదించింది. ఈ మ్యాచ్‌లో గెలుస్తామని సునీల్ గవాస్కర్ కూడా ఊహించలేదు. తన ఆత్మకథ 'సన్నీ డేస్'లో, "ఆ వికెట్‌పై మ్యాచ్‌ను కాపాడుకోగలమని నాకు నమ్మకం ఉంది కానీ, గెలుస్తామనే ఆలోచన నా మనసులోకి అస్సలు రాలేదు" అని రాసుకున్నాడు. కానీ, టీమిండియా అసాధ్యాన్ని సుసాధ్యం చేసింది. చివరి రోజు గెలుపునకు 269 పరుగులు అవసరమైన దశలో, 'లిటిల్ మాస్టర్' సునీల్ గవాస్కర్ అద్భుతమైన సెంచరీ (102) సాధించగా, గుండప్ప విశ్వనాథ్ (112) శతకంతో కదం తొక్కాడు. బిషన్ సింగ్ బేడీ నాయకత్వంలోని జట్టు ఆ చారిత్రక లక్ష్యాన్ని ఛేదించి సంచలనం సృష్టించింది. మరుసటి రోజు ట్రినిడాడ్ ఎక్స్‌ప్రెస్ పత్రిక "చరిత్రను ధిక్కరించిన భారత్, వెస్టిండీస్‌పై ఘన విజయం" అనే శీర్షికతో ప్రశంసించింది.

2. కోల్‌కతా, 2001 - ఫాలో-ఆన్ మ్యాజిక్

పోర్ట్ ఆఫ్ స్పెయిన్ విజయం చారిత్రకమైతే, 2001లో కోల్‌కతాలో ఆస్ట్రేలియాపై సాధించిన విజయం టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే ఒక అద్భుతం. ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 445 పరుగులు చేయగా, భారత్ కేవలం 171 పరుగులకే కుప్పకూలింది. 274 పరుగుల భారీ ఆధిక్యంతో ఫాలో-ఆన్‌లోకి నెట్టబడింది. ఆ దశలో భారత్‌కు అద్భుతం కంటే ఎక్కువే అవసరమైంది. అప్పుడే వీవీఎస్ లక్ష్మణ్, రాహుల్ ద్రవిడ్ మధ్య ఒక అపురూప భాగస్వామ్యం మొదలైంది. ఐదో వికెట్‌కు 376 పరుగుల రికార్డు భాగస్వామ్యం నెలకొల్పి, భారత స్కోరును 657/7 వద్ద డిక్లేర్ చేసేలా చేశారు. దీంతో ఒక్కసారిగా ఆస్ట్రేలియా ఒత్తిడిలో పడింది. తొలి ఇన్నింగ్స్‌లో హ్యాట్రిక్ సాధించిన హర్భజన్ సింగ్, ఐదో రోజు తన స్పిన్ మాయాజాలంతో ఆసీస్ బ్యాటింగ్ లైనప్‌ను కూల్చేశాడు. ఫలితంగా భారత్ 171 పరుగుల తేడాతో నమ్మశక్యం కాని విజయాన్ని అందుకుంది. ఈ గెలుపు నేటికీ అభిమానులకు గూస్‌బంప్స్ తెప్పిస్తుంది.

3. అడిలైడ్, 2003 - ద్రవిడ్ వీరోచిత ప్రదర్శన

ఈడెన్ గార్డెన్స్ అద్భుతం జరిగిన రెండేళ్లకు, అడిలైడ్‌లో ఆస్ట్రేలియాపై భారత్ మరో మరపురాని విజయాన్ని నమోదు చేసింది. రికీ పాంటింగ్ డబుల్ సెంచరీతో ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 556 పరుగుల భారీ స్కోరు సాధించింది. మళ్లీ రాహుల్ ద్రవిడ్, వీవీఎస్ లక్ష్మణ్ ద్వయం కోల్‌కతా పోరాటాన్ని గుర్తుచేస్తూ 333 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. ద్రవిడ్ (233), లక్ష్మణ్ (148) రాణించడంతో భారత్ 523 పరుగులు చేసింది. ఇక రెండో ఇన్నింగ్స్‌లో అజిత్ అగార్కర్ తన అద్భుతమైన బౌలింగ్‌తో చెలరేగాడు. కేవలం 41 పరుగులిచ్చి 6 వికెట్లు పడగొట్టడంతో ఆతిథ్య జట్టు 196 పరుగులకే ఆలౌటైంది. 230 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ తరఫున ద్రవిడ్ మరోసారి నిలబడ్డాడు. ప్రశాంతంగా, అజేయంగా 72 పరుగులు చేసి చివరి రోజు భారత్‌ను 4 వికెట్ల తేడాతో గెలిపించాడు.

4. బ్రిస్బేన్, 2021 - చారిత్రక గబ్బా గెలుపు

గాయాలతో సతమతమవుతూ, కీలక ఆటగాళ్లు లేకుండా ఆస్ట్రేలియాలో సాధించిన గబ్బా విజయం భారత టెస్ట్ చరిత్రలో ఒక శిఖరం లాంటిది. విరాట్ కోహ్లీ, జస్‌ప్రీత్ బుమ్రా, రవిచంద్రన్ అశ్విన్, మహమ్మద్ షమీ, రవీంద్ర జడేజా, హనుమ విహారి, ఉమేష్ యాదవ్ వంటి కీలక ఆటగాళ్లు లేకుండా బరిలోకి దిగిన గాయపడిన జట్టు, పటిష్ఠమైన ఆస్ట్రేలియాను ఎదుర్కొంది. ఆసీస్ తొలి



ఇన్నింగ్స్ 369 పరుగులకు సమాధానంగా, శార్దూల్ ఠాకూర్, అరంగేట్ర ఆటగాడు వాషింగ్టన్ సుందర్ వీరోచిత పోరాటంతో భారత్ 336 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో మహమ్మద్ సిరాజ్ 5 వికెట్లతో చెలరేగడంతో ఆసీస్ 294 పరుగులకు ఆలౌటైంది. 32 ఏళ్లుగా గబ్బాలో ఓటమన్నదే ఎరుగని ఆస్ట్రేలియాపై భారత్ 328 పరుగుల కఠిన లక్ష్యాన్ని ఛేదించాల్సి వచ్చింది. శుభ్‌మన్ గిల్ (91), రిషభ్ పంత్ (89లి), సుందర్ (22) అద్భుతమైన ఇన్నింగ్స్‌లతో ఆసీస్ బౌలింగ్ దాడిని ఎదుర్కొని చారిత్రక విజయాన్ని అందించారు. ఈ 3 వికెట్ల గెలుపునకు భారత టెస్ట్ చరిత్రలో ఎప్పటికీ ప్రత్యేక స్థానం ఉంటుంది.

5. లార్డ్స్, 2021 - కోహ్లీ నాయకత్వంలో దూకుడైన విజయం

2021 లార్డ్స్ టెస్టులో ఇరు జట్ల మధ్య హోరాహోరీ పోరు నడిచింది. కేఎల్ రాహుల్ సెంచరీతో భారత్ 364 పరుగులు చేస్తే, జో రూట్ అద్భుత ఇన్నింగ్స్ (180)తో ఇంగ్లండ్ 391 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో మహమ్మద్ షమీ, జస్‌ప్రీత్ బుమ్రా లోయర్ ఆర్డర్ పోరాటంతో భారత్ 298/8 వద్ద డిక్లేర్ చేసింది. చివరి రోజు దాదాపు రెండు సెషన్ల ఆట మిగిలి ఉండటంతో మ్యాచ్ డ్రాగా ముగుస్తుందని అంతా భావించారు. కానీ కెప్టెన్ విరాట్ కోహ్లీ తన జట్టులో స్ఫూర్తి నింపుతూ, "ఈ 60 ఓవర్లలో వాళ్లకు నరకం చూపించాలి" అని పిలుపునిచ్చాడు. ఆ మాటలు జట్టులో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. మహమ్మద్ సిరాజ్ (4), బుమ్రా (3), ఇషాంత్ శర్మ (2), షమీ (1) వికెట్లతో చెలరేగడంతో ఇంగ్లండ్ కేవలం 51.5 ఓవర్లలోనే కుప్పకూలింది. దీంతో భారత్ 151 పరుగుల తేడాతో చిరస్మరణీయ విజయాన్ని సొంతం చేసుకుంది. భారత టెస్ట్ క్రికెట్ ప్రస్థానంలో ఇలాంటి ఎన్నో మరపురాని విజయాలు ఉన్నాయి. 600వ టెస్టు ఆడుతున్న ఈ తరుణంలో, ఈ చారిత్రక విజయాలు నేటి తరానికి స్ఫూర్తినిస్తూనే ఉంటాయి.

# ఆస్ట్రేలియా గడ్డపై చరిత్ర.. టెస్టు సెంచరీ చేసిన తొలి బంగ్లా బ్యాటర్‌గా తన్జీద్!



ఆస్ట్రేలియా గడ్డపై బంగ్లాదేశ్ క్రికెట్‌లో సరికొత్త అధ్యాయం లిఖించబడింది. యువ ఓపెనర్ తన్జీద్ హసన్ తమీమ్ చారిత్రక సెంచరీతో అరుదైన ఘనత సాధించాడు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టెస్టు రెండో రోజు అద్భుతమైన శతకం బాదిన తన్జీద్.. కంగారూల గడ్డపై టెస్టుల్లో సెంచరీ చేసిన తొలి బంగ్లాదేశ్ బ్యాటర్‌గా చరిత్ర సృష్టించాడు. తాను ఆడుతున్న రెండో టెస్టులోనే ఈ 25 ఏళ్ల ఎడమచేతి వాటం బ్యాటర్ ఈ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ క్రమంలో 23 ఏళ్ల నాటి రికార్డును తన్జీద్ బద్దలు కొట్టాడు. 2003లో మాజీ ఓపెనర్ హన్నన్ సర్కార్ చేసిన 76 పరుగులే ఇప్పటివరకు ఆస్ట్రేలియాలో ఒక బంగ్లా బ్యాటర్ చేసిన అత్యధిక స్కోరు. దానిని అధిగమిస్తూ తన్జీద్ 190 బంతుల్లో 101 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో 8 బౌండరీలు, ఒక భారీ సిక్సర్ ఉన్నాయి. అంతకుముందు తొలి రోజు బంగ్లా పేసర్ హసన్ మహమూద్ (6/55) అద్భుత ప్రదర్శనతో ఆస్ట్రేలియాను కేవలం 198 పరుగులకే ఆలౌట్ చేసిన సంగతి తెలిసిందే. దీనికి సమాధానంగా బరిలోకి దిగిన బంగ్లాదేశ్ ఇన్నింగ్స్‌కు తన్జీద్ వెన్నెముకగా నిలిచాడు. కమిన్స్, స్టార్క్, హేజిల్‌వుడ్, లియాన్‌లతో కూడిన ప్రపంచ స్థాయి ఆస్ట్రేలియా బౌలింగ్‌ను సమర్థంగా ఎదుర్కొన్నాడు. ఇన్నింగ్స్ ఆరంభంలోనే రెండో ఓవర్లో లియాన్ బౌలింగ్‌లో జీరో పరుగుల వద్ద క్యాచ్ ఇచ్చి బతికిపోయిన తన్జీద్, ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు. మొమినుల్ హక్ (49)తో కలిసి రెండో వికెట్‌కు 102 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. 188 బంతుల్లో తన తొలి టెస్టు సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అయితే, శతకం తర్వాత నాథన్ లియాన్ బౌలింగ్‌లోనే లాంగ్-ఆఫ్‌లో క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. "ఇక్కడికి రావడం ఇదే మొదటిసారి. ఇది నాకు చాలా ప్రత్యేకం. నేను ప్రశాంతంగా ఉంటూ, సాధారణ క్రికెట్ షాట్లు ఆడేందుకు ప్రయత్నించాను" అని తన్జీద్ తెలిపాడు. మొత్తం మీద తన్జీద్ చారిత్రక ఇన్నింగ్స్‌తో బంగ్లాదేశ్ ఈ టెస్టులో పట్టు బిగించింది. ఆస్ట్రేలియాపై చిరస్మరణీయ విజయం సాధించే దిశగా ఆ జట్టు అడుగులు వేస్తోంది.

# బీసీసీఐలో భారీ మార్పులు.. డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా వీవీఎస్ లక్ష్మణ్?

**సెప్టెంబర్ ఏజీఎంలో అధికారిక ప్రకటనకు అవకాశం**

**చీఫ్ సెలక్టర్ అగార్కర్ పదవీకాలంపైనా త్వరలో నిర్ణయం**

**గతంలో హెడ్ కోచ్ పదవిని తిరస్కరించిన లక్ష్మణ్**

భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) పాలనా వ్యవస్థలో కీలక మార్పులకు రంగం సిద్ధమవుతోంది. భారత మాజీ క్రికెటర్, ప్రస్తుతం బెంగళూరులోని 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' (సీవోఈ) అధిపతిగా ఉన్న వీవీఎస్ లక్ష్మణ్‌కు పదోన్నతి లభించనుంది. అతడిని 'డైరెక్టర్ ఆఫ్ క్రికెట్' అనే కొత్త, శక్తిమంతమైన పదవిలో నియమించేందుకు బోర్డు కసరత్తు చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. సెప్టెంబర్‌లో జరగనున్న బీసీసీఐ వార్షిక సర్వసభ్య సమావేశంలో (ఏజీఎం) దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలున్నాయి. ప్రస్తుతం లక్ష్మణ్ సీవోఈ (గతంలో జాతీయ క్రికెట్ అకాడమీ) హెడ్‌గా ఆటగాళ్ల పునరావాసం, శిక్షణ వంటి బాధ్యతలు చూస్తున్నాడు. 'డైరెక్టర్ ఆఫ్ క్రికెట్'గా నియమితులైతే, ఆయన పరిధి మరింత విస్తృతం కానుంది. సీనియర్ పురుషుల, మహిళల జట్ల వ్యూహరచన, జాతీయ సెలక్షన్ కమిటీతో సమన్వయం, జూనియర్ స్థాయి నుంచి సీనియర్ స్థాయి వరకు ఆటగాళ్ల ప్రగతిని పర్యవేక్షించడం వంటి కీలక అధికారాలు ఆయన చేతికి వస్తాయి. ఇదే సమయంలో, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలం కూడా సెప్టెంబర్‌తో ముగియనుంది. ఆయన పదవీకాలాన్ని 2027 జూన్ వరకు పొడిగించాలా? లేక కొత్త వారిని నియమించాలా? అనే అంశంపై కూడా బీసీసీఐ చర్చిస్తోంది. గౌతమ్ గంభీర్ నేతృత్వంలోని కొత్త కోచింగ్ బృందంతో సమన్వయం కోసం లక్ష్మణ్ లాంటి అనుభవజ్ఞుడి సేవలు అవసరమని బోర్డు భావిస్తున్నట్లు సమాచారం. గతంలో రాహుల్ ద్రవిడ్ తర్వాత టీమిండియా హెడ్ కోచ్ పదవిని చేపట్టాలని బీసీసీఐ కోరినప్పటికీ, లక్ష్మణ్ సున్నితంగా తిరస్కరించాడు. బెంగళూరులోని నూతన సీవోఈ ప్రాజెక్టుపై దృష్టి సారించేందుకే ఆయన ఆ నిర్ణయం తీసుకున్నాడు. ఇప్పుడు ఆ ప్రాజెక్టు గాడిన పడటంతో, ఆయన అనుభవాన్ని విస్తృత స్థాయిలో ఉపయోగించుకునేందుకు బీసీసీఐ సిద్ధమైంది.




# రేపటి నుంచి శ్రీలంకతో టెస్ట్ సిరీస్.. కెప్టెన్ గిల్ కీలక వ్యాఖ్యలు


ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్‌కు చేరడమే తమ ప్రధాన లక్ష్యమని భారత టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ స్పష్టం చేశాడు. శ్రీలంకతో రేపు శనివారం గాలేలో తొలి టెస్టు ప్రారంభం కానుంది. భారత్‌కు ఇది 600వ టెస్టు మ్యాచ్ కావడం విశేషం. గాలే వేదికగా జరిగే 50వ టెస్టు కూడా ఇదే. ప్రస్తుతం డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో భారత్ ఐదో స్థానంలో ఉంది. వచ్చే తొమ్మిది టెస్టుల్లో దాదాపు ఆరు లేదా ఏడు మ్యాచ్‌లు గెలిస్తే ఫైనల్‌కు చేరే అవకాశాలు మెరుగవుతాయని గిల్ తెలిపాడు. వచ్చే ఏడాది జూన్‌లో లండన్‌లోని ఓవల్ మైదానంలో డబ్ల్యూటీసీ ఫైనల్ జరగనుంది. కాగా, శ్రీలంక పరిస్థితులకు అలవాటు పడేందుకు భారత జట్టు ముందుగానే అక్కడికి చేరుకుంది. కొలంబోలో శ్రీలంక క్రికెట్ ఎలెవన్ తో సన్నాహక మ్యాచ్ ఆడింది. ఈ అదనపు సమయం ఆటగాళ్లకు పరిస్థితులను అర్థం చేసుకునేందుకు ఉపయోగపడిందని గిల్ చెప్పాడు. బుమ్రా లేకపోయినా భారత ఫాస్ట్ బౌలింగ్‌పై గిల్ విశ్వాసం వ్యక్తం చేశాడు. ప్రసిద్ధ్ కృష్ణ అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నాడని ప్రశంసించాడు. గుర్నూర్ బ్రార్ కూడా పాత బంతితో మంచి బౌన్స్ రాబట్టగలడని పేర్కొన్నాడు. శ్రీలంకలో పిచ్ ల నుంచి బౌలర్లకు పెద్దగా సహకారం లభించకపోవచ్చని.. అలాంటి పరిస్థితుల్లో విభిన్న వ్యూహాలతో ఒత్తిడి పెంచాల్సి ఉంటుందని చెప్పాడు. దేవదత్ పడిక్కల్‌పై కూడా గిల్ ప్రశంసలు కురిపించాడు. గతంలో ఇండియా-ఏ తరఫున శ్రీలంకలో ఆడిన అనుభవం అతడికి ఉపయోగపడుతుందని తెలిపాడు. గాలే లాంటి ఓపెన్ మైదానాల్లో గాలి దిశ బ్యాటింగ్‌పై ప్రభావం చూపుతుందని వివరించాడు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## శర్వానంద్ - శ్రీను వైట్ల క్రేజీ కాంబో.. 'జార్జ్ క్రిష్' టైటిల్‌తో కొత్త సినిమా షురూ






వరుస విజయాలతో దూసుకెళుతున్న యువ హీరో శర్వానంద్, ప్రముఖ దర్శకుడు శ్రీను వైట్లతో చేతులు కలిపారు. వీరిద్దరి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న కొత్త చిత్రం శుక్రవారం ఉదయం పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ సినిమాకు 'జార్జ్ క్రిష్' అనే ఆసక్తికర టైటిల్‌ను ఖరారు చేశారు. అంతేకాదు సినిమా ప్రారంభించిన రోజే విడుదల తేదీని కూడా ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా నిర్మాత అనిల్ సుంకర మాట్లాడుతూ.. "మా చిత్రాన్ని 2027 సంక్రాంతి కానుకగా జనవరి 14న విడుదల చేస్తున్నాం. సంక్రాంతికి హ్యాట్రిక్ విజయాలు సాధించిన చరిత్ర శర్వానంద్‌కు ఉంది. ఇప్పుడు 'జార్జ్ క్రిష్' చిత్రంతో ఆ సెంటిమెంట్‌ను కొనసాగించబోతున్నాడు" అని ధీమా వ్యక్తం చేశారు. శర్వానంద్‌కు గతంలో 'శతమానం భవతి', 'ఎక్స్‌ప్రెస్ రాజా', 'నారీ నారీ నడుమ మురారి' వంటి చిత్రాలు సంక్రాంతి సీజన్‌లో మంచి విజయాలు అందించాయి. ఇప్పుడు అదే సెంటిమెంట్‌తో ఈ సినిమా కూడా పండుగ బరిలో నిలవనుంది. హైదరాబాద్‌లో జరిగిన ఈ చిత్ర ప్రారంభోత్సవానికి పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు. ముహూర్తపు షాట్‌కు ప్రముఖ నిర్మాత సురేష్ బాబు కెమెరా స్విచాన్ చేయగా, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ క్లాప్ కొట్టారు. తొలి షాట్‌కు శ్రీను వైట్ల దర్శకత్వం వహించారు. ఏటీవీ సమర్పణలో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రానికి అజయ్ సుంకర సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన మరో విశేషం ఏమిటంటే.. ప్రారంభోత్సవం రోజే ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ డిస్ట్రిబ్యూటర్ల జాబితాను ప్రకటించడం. సాధారణంగా సినిమా విడుదల సమయంలో ప్రకటించే ఈ జాబితాను తొలిరోజే విడుదల చేయడం ప్రాజెక్ట్‌పై ఉన్న నమ్మకాన్ని సూచిస్తోంది. ఈ చిత్రానికి కేవీ గుహన్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, అనూప్ రూబెన్స్ సంగీతం సమకూరుస్తున్నారు. గోపీ మోహన్, నందు సవిరిగాన కథ, మాటలు అందిస్తున్నారు. పక్కా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాతో శ్రీను వైట్ల తిరిగి ఫామ్‌లోకి వస్తారని చిత్ర వర్గాలు ఆశిస్తున్నాయి.




## నా మాటలను వక్రీకరించారు: అనసూయ భరద్వాజ్

హిందూ ధర్మం, సనాతన ధర్మంపై గతంలో తాను చేసిన వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేగడంతో... సినీ నటి, యాంకర్ అనసూయ భరద్వాజ్ సోషల్ మీడియా వేదికగా స్పందించింది. తన మాటలను కొందరు కావాలనే వక్రీకరించి ఉద్దేశపూర్వకంగా నెగిటివ్ ప్రచారం చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.తాను ఏ మతాన్ని కించపరచనని, అన్ని మతాలను సమానంగా గౌరవిస్తానని అనసూయ స్పష్టం చేసింది. తాను సనాతన ధర్మాన్ని పాటించే పక్కా హిందువునని, తన ధర్మం, విలువలు, విశ్వాసాల పట్ల తనకు ఎలాంటి అనుమానం లేదని పేర్కొంది. తాను చెప్పిన అసలు విషయాన్ని పక్కన పెట్టి, సనాతన ధర్మాన్ని అవమానించినట్లు ప్రచారం చేయడం సరికాదని హితవు పలికింది.అసలు ఏం జరిగిందంటే... గతంలో ఒక సందర్భంలో అనసూయ మాట్లాడుతూ.. 'జై శ్రీరామ్' అనే నినాదం ముసుగులో కొందరు దాడులకు తెగబడుతున్నారని, కేవలం నినాదాలు చేయడం కంటే వ్యక్తుల ప్రవర్తనే ముఖ్యమని వ్యాఖ్యానించడమే ఈ వివాదానికి కారణమైంది. సనాతన ధర్మం పేరుతో దాడులు చేయడాన్ని ప్రశ్నించిన ఆమె, తాను శ్రీరాముడినే కొలుస్తానని, ఆ భక్తితోనే తన పెద్ద కుమారుడికి హనుమంతుడి పేరు పెట్టుకున్నానని వివరించింది. ఈ వ్యాఖ్యలపై హిందూ సంఘాలు, నెటిజన్ల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమవడంతో, పరిస్థితిని చక్కదిద్దేందుకు ఆమె తాజాగా ఈ వివరణ ఇచ్చింది.




## లెఫ్టినెంట్ కల్నల్ వెంకట్ రెడ్డి'గా విక్టరీ వెంకటేశ్.. పవర్‌ఫుల్ ఫస్ట్ లుక్‌తో అంచనాలు డబుల్!

విక్టరీ వెంకటేశ్, బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రాబోతున్న ఐదవ సినిమాపై నెలకొన్న అంచనాలను మరింత పెంచుతూ, చిత్రబృందం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అభిమానులకు కానుకగా రిలీజ్ చేసిన ఈ పోస్టర్‌లో వెంకటేశ్ పవర్ ఫుల్ ఆర్మీ ఆఫీసర్ లుక్‌లో కనిపించి ఆకట్టుకున్నారు. ఈ చిత్రాన్ని 2027 సంక్రాంతికి విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ సినిమాలో వెంకటేశ్ 'లెఫ్టినెంట్ కల్నల్ వెంకట్ రెడ్డి' అనే శక్తివంతమైన పాత్రలో నటిస్తున్నారు. కౌంటర్ టెర్రరిజం, బందీలను విడిపించడంలో నిపుణుడైన సైనికాధికారిగా ఆయన పాత్ర ఉండబోతోందని ఫస్ట్ లుక్ స్పష్టం చేస్తోంది. 1986లో 'కలియుగ పాండవులు' చిత్రంతో అరంగేట్రం చేసిన వెంకటేశ్, సినీ పరిశ్రమలో 40 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రత్యేక సందర్భంలో ఈ పోస్టర్‌ను విడుదల చేయడం విశేషం.ఇప్పటికే ఖీ2, ఖీ3, సంక్రాంతికి వస్తున్నాం, మన శంకర వరప్రసాద్ గారు.. వంటి విజయవంతమైన చిత్రాలను అందించిన ఈ కాంబోలో ఇది ఐదో సినిమా కావడంతో ప్రేక్షకులు, ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో నందమూరి కల్యాణ్ రామ్ మరో హీరోగా నటిస్తుండటం అదనపు ఆకర్షణ. వీరి సరసన హీరోయిన్లుగా కీర్తి సురేశ్, కృతి శెట్టి నటిస్తున్నారు.షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, సురేష్ ప్రొడక్షన్స్, జీ స్టూడియోస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి. ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాకు జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగు తోందని, అనుకున్న సమయానికే చిత్రాన్ని పూర్తి చేయాలని చిత్రబృందం భావిస్తోంది. హిట్ కాంబినేషన్, భారీ తారాగణం, పండగ సీజన్ విడుదల వంటి అంశాలతో ఈ సినిమాపై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి.




EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com